తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
18 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 98
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## బుల్డోజర్ చర్యలను ఆపండి

- అక్టోబర్ 1వరకు ఆస్తులు కూల్చొద్దు
- సుప్రీం ధర్మాసనం సీరియస్ వార్నింగ్

న్యూఢిల్లీ,
దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న బుల్డోజర్ చర్యలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీ వరకు కోర్టు అనుమతి లేకుండా దేశంలో ఎక్కడా ఆస్తులను కూల్చరాదని ధర్మాసనం ఆదేశించింది. అయితే ఈ ఉత్తర్వు పబ్లిక్ రోడ్లు, ఫుట్‌పాత్‌లు, ఇతర వాటిపై అనధికారిక నిర్మాణాలకు మాత్రం వర్తించదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నేరాలకు పాల్పడిన వ్యక్తుల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని అధికారులు కూల్చివేస్తున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. మంగళవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ -మిగతా 2 లో



## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా

-ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని సూచన

న్యూఢిల్లీ,
ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసిన ఆయన.. తన రాజీనామా లేఖను సమర్పించారు. ఆయన వెంట ఆప్ శాసనాసభాపక్ష నేతగా ఎన్నికైన ఆతిషీ, ఇతర మంత్రులు, ఆప్ నేతలు ఉన్నారు. ఆప్ ఎల్పీగా ఆతిషీని ఎన్నుకున్నట్లు కేజ్రీవాల్ ఎల్జీకి తెలిపారు. కేజ్రీవాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించాక.. త్వరలోనే ఢిల్లీ నూతన సీఎంగా ఆతిషీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. అప్పటి వరకు ఆపద్ధర్మ సిఎంగా ఉండాలని కోరారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాంలో -మిగతా 2 లో

## నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

- పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం
- మాది ఫామ్‌మౌజ్ పాలన కాదు
- ప్రజాపాలనోత్సవంలో సీఎం రేవంతరెడ్డి
- అమరుల స్థూపం వద్ద నివాళి..
- పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ

హైదరాబాద్, గడిచిన పదేళ్లు నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన -మిగతా 2 లో





## మోడీ రాకతో రాజకీయ స్థిరత్వం

- దేశంలో అభివృద్ధి పరుగులు
- రైలు ప్రమాదాల వెనక కుట్రలు కనిపెడతాం
- మోడీ వందరోజుల పాలనపై బుక్‌లెట్ విడుదల
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,
ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు ఏర్పడి వంద రోజులు దాటిన నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ..మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకువచ్చిందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని, ప్రజలు వాటికి సాక్ష్యాలుగా నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు.
-మిగతా 2 లో



## కన్నుల పండువగా గణేష్ నిమజ్జనం

- గంగమ్మ ఒడిలో సేదతీరిన మహాగణపతి
- భక్తుల కోలాహలంతో సందడిగా సాగరతీరం
- భారీగా తరలివచ్చి నిమజ్జనాన్ని వీక్షించిన జనం
- పోలీసుల ప్రత్యేక చర్యలతో సమయానికే నిమజ్జనోత్సవం

హైదరాబాద్,
కోలాటాలు..భజనలు..తీన్మార్ స్టెప్పులు.. భాజాభజంత్రీలు...గణపతి బొప్పా మోరియా అంటూ భక్తుల నినాదాల మధ్యగణెళిశ్ నిమజ్జనం సందడిగా సాగింది. హుస్సేన్ సాగర్ పరిసరాలు పులకించాయి. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ క్రమంలో అనుకున్న సమయానికే ఖైరతాబాద్ మహా గణెళిశుడి విగ్రహ నిమజ్జనం అంగరంగా వైభవంగా జరిగింది. -మిగతా 2 లో

## పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం




- ఆపరేషన్ పోలోతో విముక్తి కల్పించిన ఉక్కు మనిషి
- విమోచనోత్సవాలపై ఇంతకాలం రాజకీయం
- పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,
నియంతృత్వ నిజాం నుంచి ప్రజలకు విమోచన లభించిన రోజు ఇది అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరేడ్ మైదానంలో -మిగతా 2 లో

## బంగాళాఖాతంలో వాయుగుండం

ఎపిలో మరోమారు వర్ష హెచ్చరిక



అమరావతి, ఇటీవల ఏపీలో వర్షాలు, వరదలు బీభత్సం సృష్టించాయి. తాజాగా వాతావరణ శాఖ మరోమారు వర్షాలప హెచ్చరించింది.
-మిగతా 2 లో

## ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ



- చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయండి
- రైతుబంధు వెంటనే ఇచ్చి నిజాయితీ చూపండి
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ
- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కేటీఆర్

హైదరాబాద్,
ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సచివాలయం ఎదుట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని స్థాపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారని.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ -మిగతా 2 లో

## సుప్రీం బుల్‌డోజర్ ఆదేశాలు హైడ్రాకు వర్తించవు




-స్పష్టం చేసిన కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, బుల్డోజర్ న్యాయాన్ని ఆపాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

(మొదటి తరువాయి)

కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక



ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

# మోడీ రాకతో రాజకీయ స్థిరత్వం

(మొదటి తరువాయి)

అమిత్ షాతో పాటు మంత్రులు అశ్వినీ వైష్ణవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 100 రోజుల పాలనలో సాధించిన ప్రగతిపై రూపొందించిన ఓ బుక్‌లెట్‌ను అమిత్ షా ఆవిష్కరించారు. పదేళ్ల అభివృద్ధి, భద్రత, సంక్షేమం తర్వాత ప్రజలు మూడవ సారి బీజేపీ మిత్ర కూటమిని మరోసారి ఆశీర్వదించారని ఆయన పేర్కొన్నారు. గడిచిన 60 ఏళ్లలో ఇలా జరగడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. ఇది దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకువచ్చిందని, పాలసీలను సమర్థవంతంగా అమలు చేశామన్నారు. ప్రధాని మోదీ తీసుకువచ్చిన కొత్త విద్యా విధానంలో.. ప్రాచీన, ఆధునిక విద్యా వ్యవస్థలు ఉన్నట్లు తెలిపారు. ఆ విద్యా వ్యవస్థ ప్రాంతీయ భాషలను గౌరవిస్తుందని హోంమంత్రి తెలిపారు. వంద రోజుల పాలన సమయంలో.. సుమారు మూడు లక్షల కోట్ల ప్రాజెక్టులను ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో ఇండ్లు, టాయిలెట్లు, గ్యాస్ కనెక్షన్లు, త్రాగునీరు, విద్యుత్తు, ఉచిత ఆహార ధాన్యాలు, ఆరోగ్యం అందించినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల వరకు దేశంలో ఇండ్లు లేని వారు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయనున్నట్లు అమిత్ షా తెలిపారు. ఇకపోతే దేశంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల వెనక ఏదైనా కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. కుట్రలు ఎక్కువ రోజులు దాగి ఉండవని వ్యాఖ్యానించారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు తీసుకొంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పనితీరును ఆయన వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించానని అమిత్‌షా పేర్కొన్నారు. 'రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూలకారణాలపై దర్యాప్తు చేస్తాం. కారణం ఏదైనా.. ప్రభుత్వం వీటిపై దృష్టి పెడుతుంది. ఇది కుట్ర అయితే.. ఎక్కువ కాలం కొనసాగదు. ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేస్తాం. ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టుకొని బలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొంటున్నాం. మోదీ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో 38 రైలు ప్రమాదాలు జరిగాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను అమిత్‌షా కొట్టి పారేశారు. అవి మొత్తం చిన్న ఘటనలని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో రైల్వే నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరిస్తున్నట్లు ప్రజలు గుర్తించారన్నారు.

# కన్నుల పండువగా గణేష్ నిమజ్జనం

(మొదటి తరువాయి)

జయజయధ్వానాల మధ్య అంతిమ పూజలు అందుకున్న ఖైరతాబాద్ మహా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం మంగళవారం ఒంటిగంటన్నరకు పూర్తయ్యింది. ట్యాంకుబండ్‌పై నాలుగో నెంబర్ క్రేన్ ద్వారా బడా గణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఖైరతాబాద్ మహా గణపతి కోసం హైదరాబాద్ నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తాయి. మహాగణపతి నిమజ్జనాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. బడా గణపతికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారు. మంగళవారం ఉదయం నుంచి ఖైరతాబాద్ గణెళిషుడి శోభాయాత్ర అట్టహాసంగా, కన్నుల పండుగలా జరిగింది. గత సంవత్సరం నుంచి ఖైరతాబాద్ నిమజ్జన కార్యక్రమం ముందుగానే జరుపుతున్నారు. ఖైరతాబాద్ బాద్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సప్తముఖ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుకున్నాడు. అనంతరం వెల్డింగ్ పనులు పూర్తయిన తర్వాత.. మహాగణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగో నంబర్ క్రేన్ వద్ద లంబోధరుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ట్యాంక్‌బండ్ జనసంద్రంగా మారిపోయింది. భాగ్యనగరమే కాదు దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణెళిషుడికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. ఉత్సవాలను ప్రారంభించి 70 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈసారి రికార్డు స్థాయిలో 70 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ప్రతిష్టించారు. శిల్పి చిన్నస్వామి రాజేందర్ ఆధ్వర్యంలో లంబోధరుడుని రూపొందించారు. 200 మంది కార్మికులు ఒకటిన్నర రోజులు శ్రమించి గణెళిషుడిని అలంకరించారు. 11రోజులపాటు మహాగణపతిని లక్షలాది మంది భక్తులు, సందర్శకులు దర్శించుకున్నారు. ఈసారి రూ.కోటి 10 లక్షల ఆదాయం సమకూరిందని నిర్వాహకులు వెల్లడించారు. హుండీ ద్వారా రూ.70 లక్షలు రాగా, ప్రకటనలు, హోర్డింగుల ద్వారా మరో రూ.40 లక్షలు సమకూరాయి. గణెళిష్ నిమజ్జనంలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారు. పబ్లిక్ గా÷-డ్గ÷న్‌లో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అటు నుంచి నేరుగా ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నారు. మహాగణపతి నిమజ్జనం జరిగే క్రేన్ నంబర్ 4 వద్ద పరిశీలన జరిపారు. అక్కడి నుంచే హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జన కార్యక్రమాలను వీక్షించారు. ఇక ఉదయం

# ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

(మొదటి తరువాయి)

కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నారని... కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుందంటూ ఎద్దేవా చేశారు. మీకు చేతనైతే హామీలు అమలు చేయండి.. 420 అడ్డగోలు హామీలు అమలు చేయండి. చేతనైతే రైతుబంధు ఇవ్వండి వానాకాలంకు 14 రోజులే మిగిలింది. చేతనైతే కరెంటు సరిగా ఇవ్వండి. చేతనైతే పింఛన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. రేవంత్ రెడ్డి చేతనైతే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అంటూ హితవుపలికారు. పోలీస్ బండ్లల్లో డీజిల్ పోయడానికి నిధులు ఇవ్వడంలేదని విమర్శించారు. రామగుండంలో రూ.2 కోట్లు డీజిల్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. అక్కడ బంకు వాళ్లు పోలీస్ బండ్లకు డీజిల్ పోయడం లేదని తెలిపారు. ఇంకో 14 రోజుల్లో వర్షాకాలం ముగుస్తుందని.. ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4000 అన్నారు అది లేదని.. మహిళలకు రూ. 2500 అన్నారని.. చేతనైతే అది ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు అని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అన్నారని... 9 నెలలు అయిపోయిందని ఉద్యోగాల ప్రస్తావన లేదని... చేతనైతే ఇవ్వని చేసి చుపెట్టాలన్నారు. ఈ రాష్ట్రంల ఇంతవరకు పాలన అనేది లేదని..కానీ రేవంత్ రెడ్డి ఇవాళ ప్రజపాలన దినోత్సవం జరుపుతున్నారని మాజీ మంత్రి మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులు విష ఆహారం తిని అవస్థలు పడుతున్నారని తెలిపారు. గురుకుల విద్యార్థినులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గురుకుల టీచర్లను 2500 మందిని తీసీ పక్కన పెట్టారన్నారు. రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసిందని.. ఎక్కడ చూసినా చికెన్ గున్యాలు, డెంగ్యూలు, విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. ప్లలెల్లో ప్రజలు దోమల బారిన పడుతున్న పిచికారి లేదన్నారు. హోంగార్డులకి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో హెల్త్ ఎమ్జ్గ÷న్సీ పెట్టే విధంగా పరిస్థితి ఉందన్నారు. ఏ ఇంట్లో చూసినా పిల్లలు జ్వరాల బారిన పడి బాధపడుతున్నారని తెలిపారు.

## బుల్డోజర్ చర్యలను ఆపండి

(మొదటి తరువాయి)

విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించి తాజా ఉత్తర్వు జారీ చేశారు. ఇదిలా ఉంటే వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న బుల్డోజర్ సంస్కృతిని ఇప్పటికే సుప్రీంకోర్టు ఖండించింది. ఇలాంటి చర్యలను గొప్పగా చేయొద్దని ప్రభుత్వాలకు వార్నింగ్ ఇచ్చింది. అయితే ఈ విషయంలో ఎన్నికల కమిషన్‌ను కూడా పిలవవచ్చని హెచ్చరించింది. మహారాష్ట్ర, జార్ఖండ్, జమ్మూ కశ్మీర్, హర్యానాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో ఈసీకి నోటీసులు ఇస్తామని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకొంది. ఈ రాష్ట్రాల్లో చాలా చోట్ల బీజేపీ అధికారంలో ఉంది. అదే సమయంలో బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపు విషయంలో మాత్రం తమ ఆదేశాలు వర్తించవని తేల్చిచెప్పింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే, సీయూ సింగ్ వాదనలు వినిపించారు. ఇప్పటికే సెప్టెంబర్ 2వ తేదీన జరిగిన వాదనల్లో దేశంలో ఎక్కడా ఈ తరహా చర్యల్లో మార్గదర్శకాలను పాటించడంలేదని పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన పిటిషనర్‌గా జామత్ ఉలేమా హింద్ వ్యవహరిస్తోంది. కూల్చివేతలకు ముందు కనీసం 40-60 రోజుల ముందుగా నోటీసులు జారీ చేయాలని, చట్ట వ్యతిరేక కూల్చివేతలకు సదరు అధికారులను బాధ్యులను చేయాలని ఆ సంస్థ సుప్రీంకు నివేదించింది. యూపీ ప్రభుత్వం పక్షాన సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ రాజీనామా

(మొదటి తరువాయి)

మనీ లాండరింగ్ ఆరోపణలతో అరెస్టైన కేజీవ్రాల్‌కు ఇటీవలే సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. తీహార్ జైలు నుంచి విడుదలైన ఆయన.. తన పదవికి రాజీనామా చేస్తానని ఆదివారం సంచలన ప్రకటన చేశారు. ఢిల్లీ ప్రజలు తనకు నిజాయతీపరుడినని సర్టిఫికెట్ ఇచ్చేవరకూ సీఎం పదవిలో ఉండనని స్పష్టం చేశారు. మధ్యంతర ఎన్నికలకు వెళ్లి తన విశ్వసనీయతను పరీక్షించుకుంటానని చెప్పారు.

## పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం

(మొదటి తరువాయి)

జాతీయ జెండాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అమరజవాన్ల స్తూపం, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. నిజాంపై వేల మంది ప్రజలు వీరోచితంగా పోరాటం చేశారని కొనియాడారు. ప్రజల బలిదానాలు, త్యాగాల తరువాత తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రజకార్ల మెడలు వంచడంలో దివంగత మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్‌ది సాహసోపేత పాత్ర అని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రజాకార్ల వారసత్వ పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కొమ్ముకాస్తున్నాయని దుయ్యబట్టారు. భర్కత్ పురలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. హైదరాబాద్ విమోచనానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కేంద్రహోంమత్రి అన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చినా హైదరాబాద్‌కు మాత్రం వెంటనే రాలేదన్నారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు.. ఆపరేషన్ పోలో ద్వారా పటేల్ ముగింపు పలికారనికొనియాడారు. పటేల్ పోలీస్ యాక్షన్‌తో నిజాం సైన్యం తలవంచిందన్నారు. పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలోతో నిజాం తలవంచారని..13 నెలల తర్వాత తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. పటేల్ లేకపోతే హైదరాబాద్ విమోచనానికి మరింత సమయం పట్టేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిజాం పాలన నుంచి విముక్తి లభించి 75 ఏళ్లు గడిచినా ఎవరూ విమోచన దినోత్సవ వేడుకలు జరపడానికి ముందుకు రాలేదని కేంద్రమంత్రి అన్నారు. ఇన్నాళ్లూ ఈ వేడుకలు నిర్వహించడానికి ఏ ప్రభుత్వమూ సాహసించలేదని పేర్కొన్నారు. విమోచన దినోత్సవం నిర్వహించేందుకు అన్ని పార్టీలు భయపడ్డాయని తెలిపారు.

## సుప్రీం బుల్‌డోజర్ ఆదేశాలు హైడ్రాకు వర్తించవు

(మొదటి తరువాయి)

రాష్ట్రంలోని నేరస్థులు, నిందితుల ఆస్తుల కూల్చివేతలకు మాత్రమే సుప్రీం ఆదేశాలు వర్తిస్తాయన్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి నిర్మించిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని స్పష్టం చేశారు. నేరస్థులు, నిందితులకు సంబంధించిన ఎలాంటి ఆస్తుల జోలికి హైడ్రా వెళ్లడం లేదని రంగనాథ్ పేర్కొన్నారు. బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపులో తమ ఆదేశాలు వర్తించవన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రంగనాథ్ గుర్తుచేశారు. హైడ్రా కూల్చివేతలపై ఇటీవల పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేస్తుందని, న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలు రావడంతో రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని స్పష్టం చేశారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం

(మొదటి తరువాయి)

పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆగ్నేయ దిశగా వాయుగుండం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వానలు పడతాయని ప్రకటించింది. మంగళ, బుధ, గురు వారాల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.పలు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వాన పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు అలర్ట్‌గా ఉండాలని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

**మేడ్చల్ జిల్లా తరంగాలు**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ గౌతం పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డి జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... మహనీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని, ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుండేలా కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి జాప్యం లేకుండా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఋణభారంతో బ్రతుకు భారమైన తెలంగాణ రైతన్న నేడు "రైతు నేస్తం" పథకం ద్వారా అందించే రైతు ఋణమాఫీతో రైతులు గర్వంగా తలెత్తుకొని తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "మహాలక్ష్మి" పథకం ద్వారా



ఇచ్చిన గ్యారెంటీలతో రాష్ట్రమంతటా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు సౌకర్యం, "మహాలక్ష్మి" వంట గ్యాస్ సబ్సిడి పథకం ద్వారా మన జిల్లాలో 500 రూపాయలకే అర్హులైన 74వేల 457 మంది లబ్దిదారులకు నేటి వరకు ఒక లక్ష 72 వేల 393 గ్యాస్ సిలిండర్లను, గృహజ్యోతితో పేదల ఇంట వెలుగులు ఆడబిడ్డ కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరాల ద్వారా లబ్దపొందుతున్నారు. వైద్యం అందక ఏఒక్కరి ప్రాణాలు పోకూడదనే ఆశయంతో కొత్తగా 163రకాల చికిత్సలను చేరుస్తు మొత్తం 1835 రకాల చికిత్సలు, 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు "రాజీవ్ ఆరోగ్య శ్రీ" పథకం ద్వారా సత్వర ఉచిత వైద్యం అందించడమే కాకుండా, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం క్రింద పాఠశాల విద్యార్థులకు చేసే వైద్య పరీక్షల్లో రాష్ట్రంలోనే మన జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. నాణ్యమైన విద్యతోపాటు విజ్ఞాన, నైపుణ్య, సామర్థ్యాలను పెంచుతూ విద్యార్థులను తీర్చిదిద్ది భవిష్యత్ తరాలకు ఆదర్శవంతమైన పౌరులను సమాజానికి అందించడానికై రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలను రూపకల్పన చేసి వారికి బంగారు భవిష్యత్తుకై కృషి చేస్తుందన్నారు. మాతా శిశు మరణాలు లేకుండా ఉండేందుకు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే ప్రభుత్వం ద్వారా మన జిల్లాలో 7 వందల 93 అంగన్ వాడీ కేంద్రాల ద్వారా 64 వేల 169 మంది పిల్లలకు మరియు 9 వేల 358 మంది గర్భిణీ మరియు బాలింతలకు పౌష్టికాహారం, ఇమ్యూనైజేషన్ అందిస్తుందన్నారు. అంతే కాకుండా మహిళలు, చిన్నారుల భద్రత కోసం "టీ సేఫ్" యాప్ ద్వారా 24 గంటలు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. మన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికి అందిస్తూ సామాజిక అభివృద్ధి లో ముందుకు సాగేందుకు మీరందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారుల పాడిన తెలంగాణ గీతాలు ఆహుతులను అలరించాయి.

## సరళభాషలో ఉన్న వేమన పద్యాలు పిల్లలకు నేర్పండి

**-నేను 25 పద్యాలు నేర్చుకున్నా-ఎమ్మెల్యే రాగమయి దయానంద్**

**-ఆషా సంస్థ ప్రచురించిన వేమన శతకం పుస్తకావిష్కరణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా, సత్తుపల్లి :** సరళ భాషలో ఉన్న వేమన పద్యాలు సులభంగా నేర్చుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆషా సంస్థ ప్రచురించిన వేమన శతక పుస్తకాలను ఎమ్మెల్యే రాగమయి,ఆషా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దయానంద్ దంపతులు కలసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సరళ భాష,విలువలు బాల్యం నుంచే నేర్పడానికి వేమన పద్యాలు ఉపయోగపడతాయనిఅన్నారు. పద్యాలు నేర్చుకోవడానికి వయసు అడ్డం కాదు. నేను పాతిక వేమన పద్యాలు నేర్చుకున్నాను. ఇంకా నేర్చుకుంటున్నాను అన్నారు. తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేస్తున్న సృజన సాహితీ సమాఖ్య బృందాన్ని వారు అభినందించారు. కార్యక్రమంలో సృజన సభ్యులు రామకృష్ణ, మధుసూదన రాజు,ఆషా డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రఘురాం రెడ్డి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** ఉభయ జిల్లాల ప్రజలకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆనాడు నెహ్రూ నేతృత్వంలో, సర్దార్ వల్లభాయ్ పటేల్ సారథ్యంలో నిజాం పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. నిజాం కబంధ హస్తాల నుంచి స్వతంత్ర భారత దేశంలో తెలంగాణ రాజ్యం విలీనమైన సెప్టెంబర్ 17..కు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవడం హర్షణీయకమని పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో గత పాలకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించారాని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు మేలు జరిగేలా పాలన కొనసాగుతోందన్నారు.

## ఖమ్మం కలెక్టరేట్లో ఘనంగా జరిగిన ప్రజా పాలన దినోత్సవం

**-కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.మధుసూదన్ నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన వేడుకలలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలు, ఉత్తర్వులను ఉద్యోగులు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులతో అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ,అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**-డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నీ వెంకటేశ్వర కాలనీలో మంగళవారం కాలనీ అధ్యక్షులు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఏ ప్రభుత్వం చేయనటువంటి సాహసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట చేయటం శుభ సూచికమన్నారు. ఈ కార్యక్రమంలో జెల్ల నరేందర్ యాదిరెడ్డి సుధాకర్ రెడ్డి సంజీవరెడ్డి జూకంటి ముత్యాలు సుధాకర్ ప్రభాకర్ దీక్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన మహోన్నత పోరాటం

**-చరిత్రను వక్రీకరిస్తే చూస్తూ సహించేది లేదు**

**-ఎండి.జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన వీరోచిత సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తే సహించేది లేదని బిజెపి మత ఉన్మాద విధానాలను మానుకోవాలి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మంగళవారం సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా పులిగిల్ల, సుంకిశాల,పహిల్వాన్ పురం,రెడ్లరేపాక గ్రామాల్లో నాటి పోరాట అమరుల స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రాంతంలో భూమి,భుక్తి,విముక్తి కోసం,దొరల దోపిడీ దారుల నుండి స్వేచ్ఛ, సమానత్వం కోసం జరిగిన మహోన్నత పోరాటమన్నారు చరిత్రతోఎలాంటి సంబంధం లేని బిజెపి నాటి చరిత్రను వక్రీకరిస్తుందన చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదన్నారు. ఈ పోరాటంలో కులం,మతం సంబంధం లేకుండా నైజాం రజాకార్లకు తాబేదార్లుగా ఉన్న భూస్వాముల,పటేల్ పట్వారీల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పేదలపై వేసిన నిర్బంధపు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మహా ఉద్యమం జరిగిందన్నారు దీనిలో వివిధ వృత్తులకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని గుర్తుచేశారు ఈ పోరాటంలో 4 వేల



మందిఅమరులయ్యారని 10 లక్షల ఎకరాల భూమినికమ్యూనిస్టులు స్వాధీనం చేసుకుని పేదలకు పంచారని అన్నారు. విసునూరు రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి, విఠల్ రావు లాంటి భూస్వాములు హిందువులే కదా? వీరు నైజాం ఏజెంట్లు కదా అని ప్రశ్నించారు. బిజెపి మతోన్మాదం ను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలని చూసే కుట్రలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలోపులిగిల్ల, సుంకిషాల, మొగిలిపాక, పహిల్వాన్పురం ,రెడ్ల రేపాక లాంటి అనేక గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఈ ఉద్యమంలో పాల్గొన్నారని వారి యొక్క స్ఫూర్తి చైతన్యాన్ని ముందుకు తీసుకుపోయేందుకు ప్రజలంతా కమ్యూనిస్టులు చేస్తున్న ప్రజా పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు నాడు కమ్యూనిస్టులు చేసిన పోరాటాల ద్వారా నేటికీ పాలకులు భూమి పంపకమనే మాటను వీడడం లేదని వారి యొక్క పోరాట స్ఫూర్తి నేటికి కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగిస్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డంవెంకటేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లిముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు,సిపిఎం సీనియర్ నాయకులు కొమ్మిడిలక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి,మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి,కందాడి సత్తిరెడ్డి,కొండే కృష్ణయ్య,సిపిఎం నాయకులు మంగ బాలయ్య,రేపాక ముత్యాలు, రాదరపు మల్లేషం, కొమ్ము స్వామి,చేగురి నగేష్,ఎండి.ఖజా, బంధారపు దనుంజయ్య, పోలేపల్లి ఉప్పలయ్య, వడ్డేమని వెంకటయ్య, వేముల అమరెందర్, మారబోయిన ముత్యాలు, ఈర్ల రమేష్, వడ్డేమాని రవి, సందేల సాయిలు, కందుల శంకరయ్య, లింగస్వామి, గాడిపల్లి వెంకయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామ పంచాయతీలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి ఇరిగేషన్ శాఖ డిఈ సునీల్ ప్రసాద్ జాతీయ జెండాను అవిష్కరణ గావించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల యొక్క త్యాగ ఫలితమే నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ లో విలీనమైందనీ,మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకుంటూ, మన రాష్ట్ర అభివృద్ధి కోసం పాటు పడాలని అన్నారు. అనంతరం ప్రజాపాలన పక్షోత్సవాలలో భాగంగా మొదటి రోజు తిమ్మాపురం-ఆత్మకూరు(ఎం)మెయిన్ రోడ్డుకు మొక్కలు నాటి నీరు పోసిన గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి సునీల్ ప్రసాద్. నాటిన ప్రతి మొక్క బ్రతకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జీ పంచాయతీ కార్యదర్శి మేడీ స్వామి, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఉపాధి హామీ పథకం ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, ఐకేపీ వివోఏ ఎన్ సరిత రెడ్డి, ఆశాకార్యకర్త రాచమల్ల రజీత, అంగన్వాడీ ఆయా ఎండీ నస్రీన్, గ్రామ పంచాయతీ కారోబార్ కోల మచ్చగిరి గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, కోల మల్లయ్య గౌడ్, బట్టు బిక్షపతి,గ్రామస్తులు మేడోజు శ్రీనివాస్ చారి, కొసన నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** మంగళవారం విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు విలేజ్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ స్థల ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణులు మహిళా భక్తులు విశ్వకర్మ జయంతి పూజా కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ భగవాన్ జెండా ఆవిష్కరణ గౌరవ సలహాదారులు ఉల్లి రాజేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం కర్ణ కంటి నాగన్న అన్నదానం చేయడం జరిగింది. విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మ సంఘ సభ్యులు మరియు పెద్దలు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బొల్లోజు నరసింహ చారి. ఉపాధ్యక్షులు కందుకూరి రాజేంద్ర చారి. ప్రధాన కార్యదర్శి చిట్టోజు రమణాచారి, కోశాధికారి తుమ్మనపల్లి జితేందర్ రావు, గౌరవ అధ్యక్షులు రామడుగు వెంకటాచారి, గౌరవ సలహాదారులు బొల్లోజు రామ్మోహన్ చారి, ఉల్లి రాజేశ్వరరావు, కర్ణ కంటి నాగన్న, ఉల్లి వెంకటేశ్వర్లు, బొల్లోజు శ్రీనివాస చారి, ఆరెందుల కుమారస్వామి, బొల్లోజు రమేష్, బొల్లోజు యాకాంబ్రా చారి, చిట్టోజు శ్రీనివాస్, ఉల్లి రవి, బొల్లోజు వీరన్న, బొల్లోజు వెంకన్న, బొల్లోజు పార్ధి, కర్ణ కంటి గుట్టలు, హరీష్, మరియు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు. బొల్లోజు రమేష్, బొల్లోజు యాకాంబ్రా చారి, చిట్టోజు శ్రీనివాస్, ఉల్లి రవి, బొల్లోజు వీరన్న, బొల్లోజు వెంకన్న, బొల్లోజు పార్ధి, కర్ణ కంటి గుట్టలు, మరియు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.


తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

## వంగపల్లీ గ్రామ వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ బిజెపి మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ గౌడ్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి మాజీ మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ , వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు దొంతు భరత్ కళ్లెం శ్రీనివాస్ గౌడ్ కి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చితర్ల కృష్ణ గౌడ్, నరసింహ చారి, రాంపల్లి వెంకటేష్,చొల్లేరు భుతూ అధ్యక్షులు క్రాంతి, రామజిపేట బూత్ అధ్యక్షులు నర్సింలు గౌడ్, వంగపల్లి భూత అధ్యక్షులు నరసింహులు గౌడ్, బాలకృష్ణ, అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సత్తు తిరుమలేష్ ఆధ్వర్యంలో రాజపేట మండలం బేగంపేట గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిన టిఆర్ఎస్ పార్టీ కుటుంబ నాయకులు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు సహించ బోధని తెలంగాణ అసెంబ్లీ ముందు అప్పటి ప్రభుత్వం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఉంచిన స్థలాన్ని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు మరో నాలుగు సంవత్సరాలలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే రాచమర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి. అదే స్థలంలో తెలంగాణ తల్లి గ్రహాన్ని అంగరంగ వైభవంగా నిర్మిస్తామని తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆశయాన్ని కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీరుస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసి విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన మండల ప్రత్యేకాధికారి రాజారామ్






**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి ఎం రాజారామ్ జాతీయ జెండాను ఎగురవేసి గీతాలపన చేసి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేది అని ఆనాటి కేంద్ర హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో నిర్వహించిన ఆపరేషన్ ఫాలో కార్యక్రమం ద్వారా విజయవంతమై 1948 సెప్టెంబర్ 17న సాయంత్రం 5 గంటలకు మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో అంతర్భాగమని రేడియో ద్వారా ప్రకటించారు అని అన్నారు. ప్రకటన చేసినా అప్పటివరకు నిజాం నిరంకుశ పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడం జరిగిందన్నారు. కావున ఈరోజు (సెప్టెంబరు17తేదీన) మనం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్నమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎం రాజారామ్, ఎంపిడిఓ జె రాములు నాయక్, పంచాయతీ రాజ్ ఏఈ,ఎంపిడిఓ ఆఫీసు సూపరింటెండెంట్ వెల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, ఎంపిడిఓ ఆఫీసు సీనియర్ మరియు జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది, తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,నాయకులు తండ శ్రీశైలం గౌడ్, ఉపాధి హామీ పథకం ఈసీ సుంకరి శ్రీనివాస్ గౌడ్, టీఏలు జె యాదిరెడ్డి, జె నిర్మల, కంప్యూటర్ అపరేటర్ బి శ్రావణ్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధుతో లబ్ధిదారులు ఆర్థికాభివృద్ధి చెందాలి





**-భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సాయం**
**-సిరిపురం గ్రామంలో సోలార్ వ్యవసాయ పంపు సెట్లు పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటుకు ఎంపిక**
**-సేంద్రియ వ్యవసాయ సాగు ఉత్పత్తుల మార్కెటింగ్ కు ప్రత్యేక కొనుగోలు వ్యవస్థ ఏర్పాటు**
**-మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో దళిత బంధు రెండవ విడత లబ్ధిదారులకు మంజూరు**
**-పత్రాలు పంపిణీ చేసిన ఉప ముఖ్యమంత్రి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా పలు గ్రామాలలో విస్తృత పర్యటన చేశారు. దళితబంధు పథకాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచించారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి, చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ లో చింతకాని మండల దళితబంధు లబ్ధిదారుల మిగులు నిధుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య స్ఫూర్తితో పని చేసే భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన నేపథ్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన దినోత్సవాన్ని వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే అవుతుందని తెలిపారు.చింతకాని మండలంలోని దళిత కుటుంబాలన్నింటికి దళిత బంధు పథకం మంజూరులో భాగంగా, 3,462 కుటుంబాలు ఎంపిక చేయడం జరిగిందని, మొదటి, రెండవ విడతలో సంపూర్ణంగా దళిత బంధు సాయం అందని 847 కుటుంబాలకు ప్రత్యేక అధికారుల ద్వారా సర్వే చేయించి మంగళవారం 15 కోట్ల 54 లక్షల 32 వేల 629 రూపాయల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.వ్యాపారం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని,దళిత బంధు యూనిట్స్ ను లబ్ధిదారుల నుంచి కొనడానికి వీలులేదని, బెదిరించి తీసుకువెళ్లడం నేరమని, లబ్ధిదారులను బెదిరించి తీసుకువెళ్లిన యూనిట్స్ ను తిరిగి తీసుకువచ్చి అప్పగించాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఎస్సి, ఎస్టీ లకు రూ. 6 లక్షల ఆర్థిక సహాయం అందించబోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడానికి పెనుభారమైన ఆనాటి పాలన పరిస్థితులను సరిచేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఒకటవ తేదీన ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని, గత ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన ఆసుపత్రి మందుల బిల్లులు,కల్యాణ లక్ష్మి, మధ్యాహ్న భోజనం,కార్మికుల గౌరవ వేతనం,హాస్టల్ మెస్ బిల్లుల బకాయిలను ప్రజా ప్రభుత్వం క్లియర్ చేసిందని అన్నారు.గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడంతో పాటు కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని,దీని ద్వారా ఉత్పత్తైన విద్యుత్తులో గృహ యజమాని వినియోగానికి పోను మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేసి డబ్బులను అందజేస్తుందని అన్నారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సోలార్ వ్యవసాయ పంపుసెట్లు తీసుకొస్తున్నామని,సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ద్వారా మిగిలిన కరెంటును ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అదనపు ఆదాయం కల్పిస్తుందని అన్నారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని, ఈ గ్రామంలోని ప్రతి రైతుకు పూర్తి ప్రభుత్వ ఖర్చుతో సోలార్ వ్యవసాయ పంపు సెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలలో భాగంగా ఈ సంవత్సరం భూమిలేని నిరుపేదలకు నేరుగా వారి ఖాతాల్లో 12 వేల రూపాయలు జమ చేస్తామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వచ్చే ఐదు సంవత్సరాల్లో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని,మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని,ఈ ప్లాంట్లు ఉత్పత్తి చేసే సోలార్ విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేసి మహిళలకు ఆదాయం సమకూరుస్తుందని అన్నారు.సేంద్రియ వ్యవసాయ సాగును ప్రోత్సహించడంలో భాగంగా చింతకాని మండలానికి పెద్దపీట వేస్తామని, సేంద్రీయ వ్యవసాయ సాగు ద్వారా చేసే ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి కొనుగోలు వ్యవస్థను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.శాసనసభ్యుడుగా తనను గెలిపించిన మధిర నియోజకవర్గం ప్రజలు తలెత్తుకునే విధంగా రాష్ట్రంలో పాలన అందించడం జరుగుతుందని, ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం పని చేస్తానని. సంపద సృష్టించి, సృష్టించిన సంపద ప్రజలకు అందించడం కోసమే మీ శాసనసభ్యుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పని చేస్తాడని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,చింతకాని మండలంలో సాచురేషన్ మోడ్ లో దళితబంధు పథకం అమలుచేశామన్నారు. అనుభవం ఉన్న యూనిట్ల వైపే లబ్దిదారులు వెళ్లాలని, పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు. దళితబంధు యూనిట్లు కొనడం,అమ్మడం నేరమని, ఇట్టిదానిపై కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్,ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా అధికారులు గ్రామ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో మంగళవారం రోజు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి కార్యక్రమాన్ని భువనగిరి పట్టణంలోని విశ్వకర్మ హాస్టల్ సంఘ భవనంలో వడ్రంగి సహకార సంఘ కార్యాలయంలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లతో ప్రత్యేక విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. బ్రహ్మంగారి గుడి పంతులు బ్రహ్మచారి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ట్రస్ట్ శాశ్వత సభ్యులు కుందారపు కృష్ణాచారి,కేమోజు అంజయ్య , కార్యదర్శులు వెల్దుర్తి రఘునాథ్, సొల్లేటి గోవర్ధన చారి,మనుమయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఒడ్లోజు ఉపేంద్ర చారి, వడ్రంగి సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటాచారి, స్వర్ణకార సంఘం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్ చారి, కటిక మూజు ప్రతాప్, బ్రహ్మచారి, నరేందర్, కుందారపు ప్రవీణ్, ఆంజనేయులు, నాగార్జున చారి, అంజనేయులు, గోపాల్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండల కేంద్రంలో మోటాకోండుర్ పట్టణ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మోటాకోండుర్ మండల కేంద్రంలో కాంగ్రెసు పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, అనంతుల ఎల్లారెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ శ్రీనివాస్, జంపాల నాగచందర్, భూమండ్ల బంగారి, రేగు రమేష్, జంగవెల్లి రాజశేఖర్, గవ్వల సిద్దులు, సీనియర్ నాయకులు ఎగ్గిడి వెంకటయ్య, జీవీలికపల్లి రాములు,ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు కొల్లూరి బిక్షపతి, మర్రికుక్కల గణేష్, గంజి గణేష్ రెడ్డి, నల్ల మహేందర్ రెడ్డి, బీరకాయల గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# భూమి భుక్తి తెలంగాణ విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులే...

-సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
సెప్టెంబరు 17 తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కీలుకానీ లక్ష్మణ్ అధ్యక్షతన షాపూర్ నగర్ శుభం హోటల్ దగ్గర సాయుధ పోరాట యోధులకు నివాళులర్పించి పార్టీ జెండాని సీనియర్ నాయకులు జి వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటం భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబు దొరల జాగీర్దార్ల నిరంకుశ పరిపాలనపై తుపాకీ ఎక్కుపెట్టి బాంచన్ దొర కాలు మొక్కుతా అనే చేతుల తోటే బందుకు పట్టించిన చరిత్ర కమ్యూనిస్టులదని అలాంటి చరిత్రను వక్రీకరించి కొంతమంది మతోన్మాద శక్తులు ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజల తిరుగుబాటుగా చిత్రీకరిస్తున్నారని ఇంకో బూర్జువా వర్గం తెలంగాణను విముక్తి చేసింది సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని పటేల్ సైన్యం అని వక్రీకరిస్తున్నారని తెలంగాణ విముక్తి కొరకు భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం రావి నారాయణరెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి నల్ల నర్సింలు దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ నాయకత్వంలో వీరోచిత పోరాటం చేసి నిజాం సర్కార్ మెడలు వంచి భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచి 4000 మంది ప్రాణత్యాగం చేసింది కమ్యూనిస్టులేనని అలాంటి త్యాగాల్ని సమాజం గుర్తు పెట్టుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక కర్షక పేదలను సమీకరించి తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న పార్టీ మండల కమిటీ సభ్యులు పి అంజయ్య పార్టీ నాయకులు కే. శ్రీనివాస్ కరుణాకర్ దుర్గా నాయక్ భాష కృష్ణ ఏసు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సెప్టెంబర్ 17 రోజున పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా స్వతంత్ర భారతదేశ తొలి హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల అలంకరించి జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న. అనంతరం అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ మొలుగురి సత్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు తెలంగాణ చరిత్ర , అమరవీరుల త్యాగాలు , మహా నాయకుల జీవిత పాఠాలు తప్పకుండా తెలుసుకోవాలని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి విద్యార్థి ఎదగాలని కోరారు. నేటి విద్యార్థులే రేపటి నాయకులు కాబట్టి చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని తల్లి దండ్రుల ఆశలు నెరవేర్చాలి అని అన్నారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు స్వామి,శ్రీనివాస చారి,అనురాధ, వెంకటేశంలు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణంలో పట్టుబడిన గంజాయి



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ సైదులు ఆదేశాల మేరకు డిటిఎఫ్ భువనగిరి ఎక్సైజ్ టీం సోమవారం రోజున ముందస్తు సమాచారం మేరకు భువనగిరి పట్టణంలోని జంఖాన్ గూడ లో ఇంటి.నెం. 2-5-73 గల ఒక ఇంటిలో సోదాలు నిర్వహించగా అట్టి ఇంటిలో గంజాయి విక్రయిస్తున్న ఖోస్లాపార, సబ్దాల్పూర్ గ్రామం, మాల్దా జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రమునకు చెందిన జహీర్ షేక్, తండ్రి యాష్మిన్ షేక్ ను అదుపులోకి తీసుకుని అతని నుండి సుమారుగా (100) గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం అతన్ని భువనగిరి స్టేషన్ లో ఎక్సైజ్ ఎస్హెచ్ఓ కి అప్పగించగా అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండుకి పంపించడం జరిగింది. ఈ సోదాలలో డిటిఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాధా క్రిష్ణ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిదధిలో ఎవరైనా అక్రమంగా గంజాయిని విక్రయించిన, నిల్వ వుంచిన, మాదకద్రవ్యాలను మత్తు పదార్థాలను సేవించడం నేరం అని అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీస్కుకోవడం జరుగుతుంది అని జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ సైదులు తెలిపారు.

## జడ్.పి.హెచ్.ఎస్ కోమటిపల్లిలో ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారంనాడు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ మరియు తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కాఅధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మరియు అడ్వకేట్ సోమ రాంరెడ్డి (మహబూబాబాద్)ల సహకారంతో 8వ తరగతి చదువుతూ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్( ఎన్ ఎం ఎం ఎస్) పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందించారు.ఈ సందర్భంగా హాజరైన పాఠశాల ఏ ఏ పి సి చైర్మన్ కొట్టం చామంతి యాకమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందివ్వడం ద్వారా సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ధాతలకు ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులు బాగా కష్టపడి చదివి స్కాలర్షిప్ సాధించాలని వారికి పరీక్షకు అవసరమయ్యే పరీక్షా సామాగ్రిని తాను అందిస్తానని అన్నారు.ఇంచార్జ్ హెడ్మాస్టర్ గోలి శ్రీనివాసరెడ్డి,ధాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ధాతల ద్వారా విద్యార్థులకు ఉచిత స్టడిమెటీరీయల్ అందివ్వడానికి కృషిచేసిన ఆంగ్ల ఉపాధ్యాయులు మద్ది మాధవ్ మరియు ఎన్.ఎం.ఎం.ఎస్ ఇంచార్జ్ గణిత ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్ లను అభినందించారు.పరీక్షరాసే విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పే మెళకువలను పాటిస్తూ ,సబ్జెక్టుల్లో గల అనుమానాలను నివృత్తి చేసుకుంటూ 60 రోజులు ప్రణాళిక బద్ధంగా చదివి స్కాలర్షిప్ సాధించేందుకు కృషిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజయ్య, రంగయ్య,బలరాం, దయాకర్, ఎమధుకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవంనాడు జాతీయ జెండా ఎగురవేసిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జి కాశీనాథ్




**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ చేసిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ౣ పల్లెపాడులో గ్రామబూత్ అధ్యక్షులు శెట్టిపల్లి కుమార్ పతాకావిష్కరణ చేయడం జరిగింది. తదనంతరం భరతమాత ముద్దుబిడ్డ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాస్పోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, కిసాన్ మోర్చ మండల పార్టీ అధ్యక్షులు అంబోజు అంజయ్య, మండల ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి, చంద్రారెడ్డి, మండల కార్యదర్శులు బబ్బూరి శివలింగం, బూడిది నరసింహ,యువ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు లోడి వెంకటయ్య, బూత్ అధ్యక్షులు రాగటి మచ్చగిరి, మచ్చ సత్యనారాయణ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అస్తిత్వాన్ని తాకట్టు పెట్టె సిగ్గు మాలిన చర్య

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రాష్ట్ర న చి వా ల య ం ం , అమరజ్యోతి మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సచివాలయం ఆవరణలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన చర్యకు నిరసనగా మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు బాధకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టుకోవాలనుకుంటే బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదని కానీ, తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2023 జూలైలోనే స్థలాన్ని ఎంపిక చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుసంస్కారంతో తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్య గౌడ్, రేపాక స్వామి, పేరబోయిన సత్యనారాయణ, చిత్తర్ల బాలయ్య, గడ్డం చంద్రం, దేవపూజ అశోక్, బండ రామస్వామి, వాసం రమేష్, బండ సిద్దులు, నజీర్, కరుణాకర్, శ్రీనివాస్, అంకం నర్సింహ, దండబోయిన వీరేశం, ముక్కెర్ల శ్రీశైలం, బిట్టు కుమార్, బండి వాసు, కృష్ణస్వామి, కన్నప్ప, కె రాజు, సీహెచ్ చిరంజీవి, ఆకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నోబెల్ శాంతి గ్రహీతల సమావేశానికి సందీప్ మఖ్తల

-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా హాజరుకానున్న టీ కన్సల్ట్ చైర్మన్
-నిర్వాహకులకు లేఖ రాసిన మంత్రి జూపల్లి కృష్ణారావు
-3 రోజుల పాటు జరిగే సమావేశాల్లో పాల్గొననున్న సందీప్
-వచ్చే ఏడాది సమావేశాలు తెలంగాణలో జరిగేలా సందీప్ ప్రత్యేక మరియు ప్రొ ప్రసాద్ చొరవ



**తరంగాలు న్యూస్,ఆలేరు ఆర్సీ :**
ప్రపంచ శాంతి కోసం నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల అభిప్రాయాలు పంచుకునే అత్యంత ప్రతిష్టాత్మక సదస్సులో టీ కన్సల్ట్ చైర్మన్ సందీప్ కుమార్ మఖ్తల పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన హాజరు కానున్నట్లు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యక్రమ నిర్వాహకులకు లేఖ రాశారు. అనివార్య కారణాల వల్ల తాను హాజరుకాలేకపోతున్నందున సందీప్ మఖ్తలను మరియు గాంధీ కింగ్ ఫౌండేషన్ అధ్యక్ష్యులు ప్రొఫెసర్ ప్రసాద్ తమ తరఫున పంపిస్తున్నట్లు వివరించారు. ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకూ మెక్సికోలోని మాంటరీలో జరగనున్న సమావేశాల్లో ఈ మేరకు టీ కన్సల్ట్ చైర్మన్ సందీప్ మఖ్తల పాలుపంచుకోనున్నారు. ప్రపంచశాంతి కోసం కృషి చేసిన వారికి నోబెల్ శాంతి దక్కుతుందనే విషయం తెలిసిందే. ఈ గుర్తింపు సొంతం చేసుకున్న ప్రముఖుల యొక్క భావాలను పంచుకునేందుకు మరియు వారి ద్వారా మరిన్ని శాంతికాముక నిర్ణయాలు వెలువరించేందుకు నోబెల్ పీస్ సమిట్ పర్మనెంట్ సెక్రటేరియట్ ప్రతి ఏటా నోబెల్ శాంతి గ్రహీతల సమావేశాలను నిర్వహిస్తుంది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీతలతో పాటుగా వివిధ రంగాల్లో పేరొందిన వారిని, వివిధ ప్రభుత్వాలను ఈ సమావేశానికి ఆహ్వానిస్తుంటారు. తెలంగాణ రాష్ట్రానికి అందిన ఈ ఆహ్వానానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సందీప్ మఖ్తలను ప్రతిపాదిస్తూ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యక్రమ నిర్వాహకులకు లేఖ రాశారు. సందీప్ కుమార్ మఖ్తలతో పాటుగా గాంధీ కింగ్ ఫౌండేషన్ యొక్క చైర్మన్ ప్రొఫెసర్ గొల్లనపల్లి ప్రసాద్ కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. టీ కన్సల్ట్ హోదాలో సందీప్ మఖ్తల చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు సందీప్ మఖ్తలను ప్రతిష్టాత్మకమైన నోబెల్ శాంతి గ్రహీతల సమావేశానికి ప్రతిపాదించింది. అంతర్జాతీయంగా వివిధ అభివృద్ధి చెందుతున్న దేశాలకు టెక్నాలజీ మరియు టెక్నాలజీ ఆధారిత సేవలను టీ కన్సల్ట్ , డబ్ల్యూటీఐటీసీలతో అందించడం ద్వారా చైర్మన్ సందీప్ మఖ్తల ప్రజల జీవితాల్లో మార్పులు తేవడంతో పాటుగా శాంతి స్థాపనకు సైతం తన వంతు కృషి చేశారు. ఈ నేపథ్యంలో నోబెల్ పీస్ సమిట్లో సందీప్ మఖ్తల పాల్గొనడం ఇటు టెక్నాలజీ పరంగా అటు రాష్ట్ర ప్రాతినిధ్యం పరంగా కీలక మైలురాయిగా నిలవనుంది. కాగా, వచ్చే ఏడాది జరిగే నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల సమావేశం హైదరాబాద్లో నిర్వహించేందుకు సందీప్ మఖ్తల ఇప్పటికే నిర్వాహకులతో చర్చలు జరిపారు. భారతదేశం గాంధీ మహాత్ముడి పుట్టినిల్లు. ఆయన సిద్ధాంతాలతో ముందుకు సాగుతున్న ఈ దేశంలో గ్లోబల్ పీస్ సమిట్ నిర్వహించాలి అని కోరారు. హైదరాబాద్లో నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల సమావేశం నిర్వహించినట్లైతే, హైదరాబాద్ మహానగర ఖ్యాతి మరోమారు విశ్వవ్యాప్తం కానున్న నేపథ్యంలో సందీప్ మఖ్తల ఈ మేరకు తన వంతు తీవ్ర కృషి చేస్తున్నారు. తాజాగా నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల సమావేశానికి హాజరుకానుండటంపై సందీప్ మఖ్తల స్పందిస్తూ, టీ కన్సల్ట్ చైర్మన్ హోదాలో అంతర్జాతీయంగా వివిధ దేశాలలో విద్య, వ్యవసాయం, టెక్నాలజీ, ప్రజాపాలన, ఆరోగ్యం వంటి రంగాల్లో మేం సేవలను అందిస్తున్నాం. దీంతోపాటుగా టెక్నాలజీ మరియు టెక్నాలజీ ఆధారిత సేవలలో టీ కన్సల్ట్ ప్రత్యేకత కలిగి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాల్లో మార్పులు తేవడంతో పాటుగా శాంతి స్థాపనకు తోడ్పడిన ప్రముఖులు పాల్గొనే నోబెల్ పీస్ సమిట్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున నన్ను ప్రతినిధిగా పంపించడం సంతోషకరంగా ఉంది. రాష్ట్ర ప్రతిష్టా పెరిగేలా నా వంతు కృషి చేస్తాను. వచ్చే ఏడాది ఈ సమావేశం హైదరాబాద్లో జరిగేలా శాయశక్తుల ప్రయత్నిస్తాను అని వెల్లడించారు.

# సెప్టెంబర్ -17 తెలంగాణ విద్రోహ దినంగా పాటిద్దాం.

**-పోరాడుదాం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల ఆశయాల కోసం.**

**-ఆపరేషన్ పోలో ఒక బూటకపు చర్య.**




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** భూమి భుక్తి విముక్తి కోసం, దున్నే వాడిదే భూమి అనే నినాదంతో ఆనాడు తెలంగాణ ప్రజలు ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, ఆయన సైన్యం అయిన రజాకార్లకు వ్యతిరేకంగా నడిపిన సాయుధ రైతాంగా పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరిస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంఘ రాష్ట్ర కన్వినర్ శ్రావణ్, గణేష్ లు హాజరై మాట్లాడుతూ భూమి, భూక్తి, విముక్తి కోసం ఆనాడు ప్రజలు నిజాం సైన్యం ఐన రజాకార్లతో పాటు భూస్వాములు, పెత్తందారులు, జగిర్ధారులకు వ్యతిరేకంగా ఉవ్వేత్తున సాగుతున్న సాయుధ పోరాటం క్రమంగా తెలంగాణ ప్రాంతమంతా వ్యాపిస్తున్న తరుణంలో ఈ పోరాటానికి కమ్యూనిస్టులు తోడై వేలది గ్రామాలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేసి, పది లక్షల భూములను ప్రజలకు పంచారన్నారు. అలాగే సాగుతున్న ఈ సాయుధ పోరాట ప్రభావం ఇతర ప్రాంతాలపై పడి కమ్యూనిస్టులు బలపడుతారనే భయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తో కుమ్మక్కై, ఆపరేషన్ పోలో అనే సైనిక చర్యతో పటేల్ సైన్యం తెలంగాణ ప్రాంతంపై దండేత్తి ఇక్కడి సాయుధ పోరాటాన్ని అణిచివేసి, కమ్యూనిస్టులతో పాటు అమాయకమైన వేలాది ప్రజలను అక్రమంగా జైలులో బందించారన్నారు. ఆ సైనిక చర్యలో వేలాది అమాయక ప్రజలను కమ్యూనిస్టు అనే నేపంతో కాల్చి చంపి, మహిళలపై హత్యాచారాలు, మానభంగాలు చేసి ప్రజలను హింసించచేవారని వారు మాట్లాడారు. ఆపరేషన్ పోలో సైనిక చర్య తర్వాత సెప్టెంబర్ -17 న అప్పటి భారత ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతాన్ని ప్రజల అభిప్రాయ సేకరణ లేకుండా భారతదేశంలో కలిపారని, ప్రశ్నించిన కమ్యూనిస్టును, ప్రజలను చిత్ర హింసలు పెడుతూ అప్పటి పటేల్ సైన్యం ప్రజల పట్ల కర్కషంగా ప్రవర్తించరాని ఈ ఆపరేషన్ పోలో అనేది ఒక భూటకపు చర్య అని వారు మాట్లాడుతూ ఈ సెప్టెంబర్ -17 ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దీనమే అని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కన్వినర్ ఉప్పుల శివ, శరత్, శివ, నరేందర్, మహేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చరణ్, అశోక్, సుచేందర్, రాక్షత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఒకవైపు నల్ల జెండా , మరోవైపు జాతీయ జెండాతో.నిరసన తెలంగాణ శ్రీనివాస్ నాయక్



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** సెప్టెంబర్ 17వ తారీఖున నిజమైన తెలంగాణ స్వాతంత్ర దినోత్సవం గా నర్సంపేట కంటెస్టెడ్ శాసన సభ్యులు సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు.. కొన్ని పార్టీలు , అతివాద, మితవాద, మధ్య యవాదులు విమోచనం, విలీనం అంటూ కులం, మతం, ప్రాంతం పేరు చెబుతూ మోసం చేస్తూ ప్రజల ఐక్యత దెబ్బ కొడుతున్నారని విమర్శించారు నాడు నవాబు లను ఎదిరించిన వారిలో మొగిలయ్య గౌడ్, సోయబుల్లాఖాన్ ఎందరో సర్దార్ వల్లభాయ్ పటేల్ కు మద్దతుగా ఆపరేషన్ కు సహకరించారని కొనియాడారు అంతేకాదు దాశరధి, కాళోజి తదితరులు జైలు జీవితం గడిపారని నేటికి 75 సంవత్సరాలు అవుతున్న నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ఉద్యమ యోధులకు సరైన గుర్తింపు లేదని ఒకవైపు నల్ల జెండా, మరోవైపు జాతీయ జెండాతో నిరసన తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు మహాత్మా గాంధీ కంటే సర్దార్ వల్లభాయ్ పటేల్ ను మేము గౌరవిస్తామని నాటి నవాబు వ్యతిరేక పోరాట యోధులను స్మరిస్తూ జోహార్లు అర్పిస్తోమని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి హార్థిక శుభాకాంక్షలు

**-తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** హైదరాబాద్ గాంధీ భవన్ లో మంగళవారం రోజు మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలసి పుష్పగుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరింత కృషి చేస్తారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**-పలుచోట్ల జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించినారు.ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీర్ల ఐలయ్యకి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఇతర అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.ఆ తర్వాత జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాకు సంబంధించిన సందేశాన్ని తెలియజేసారు.ఆ తర్వాత పలు పాఠశాలల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించి విద్యార్థులను అభినందించారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించినప్పటికీ తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న విమోచన కలిగింది. ఆ రోజున కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రాన్ని విముక్తి చేయడం జరిగింది. ఇప్పుడు మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతోంది అని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రం అంతటా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని సూచించారు.ఈ వేడుకలు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాదేఖా బేగం ఖాదర్, ఉదయ్ భాస్కర్, సత్యం, మలగం రమేష్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, మారం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేందర్, దుర్గారావు, వినయ్, కోల నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి . అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, మాజీ సర్పంచ్ లు జెన్నాయికోడే నగేష్, సుబ్బారు వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు గుప్తా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశంగౌడ్, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్ , బత్తిని ఉప్పలయ్య గౌడ్,ఎండీ యూసుఫ్,ఎద్దు వెంకటేశ్వర్లు, జెన్నాయికోడే యుగేందర్, యెలగందుల శ్రీను, పైళ్ల దామోదర్ రెడ్డి,తొండల అనిల్,ఎనూతల నగేష్,కూరెళ్ల అనిల్, ఎండీ జహంగీర్,కోరే కనకయ్య, ఎలిమినేటి మురళి ,గట్టు శేఖర్,ఎండీ మజీద్,గట్టు శేఖర్, తవిటి వెంకటేష్ ,లోడి మహేష్, ఎండి జహంగీర్, రాచమళ్ళ కృష్ణ, రాచమళ్ళ మచ్చగిరి,బద్దుల వెంకటేష్, విద్యాసాగర్, క్రాంతి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి కారు బోల్తా డ్రైవర్ కు స్వల్ప గాయాలు

**-తృటిలో తప్పిన పెను ప్రమాదం.. ప్రాణాలోతో బయటపడ్డ కారు డ్రైవర్**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండల కేంద్రం లో సోమవారం అర్ధరాత్రి సమయంలో బ్రహ్మంగారి తండా సమీపంలో రాంగ్ రూట్ లో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయే క్రమంలో కారు బోల్తా పల్టీ కొట్టిన సంఘటన బ్రహ్మంగారి తండ సమీపాన చోటు చేసుకుంది..పూర్తి వివరలోకి వెళితే ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కారు డ్రైవర్ సోమా మోహన్ రెడ్డి కారు డ్రైవర్ గా పని చేస్తున్నాడు ఈ క్రమంలో తన బంధువులు కేసముద్రంలో ట్రైన్ దిగడంతో బంధువులను కారు లో తీసుకరావడానికి డ్రైవర్ సోమా మోహన్ రెడ్డి కారు నడుపుకుంటూ వెలుతుండగా బ్రహ్మంగారి తండ సమీపాన అర్ధరాత్రి సమయంలో ఎదురుగా రాంగ్ రూట్ లో వస్తున్న గ్రానైట్ లారిని తప్పించబోయే క్రమంలో కారు చాలా దూరంలో పల్టీలు కొట్టింది. కానీ డ్రైవర్ కు ప్రాణాపాయంతో బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు... ఇప్పటికైనా అధిక లోడుతో వెళుతున్న గ్రానైట్ లారీలు పై మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారుం.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# చరిత్రను వక్రీకరిస్తున్న కాంగ్రెస్, బీజేపీలు

**-సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులు**

**-రావులపెంటలో ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఓట్ల కోసం కాంగ్రెస్ బిజెపి పార్టీలు చరిత్రను వక్రీకరిస్తున్నాయని, సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయం నుండి శెట్టి పాలెం పచ్చరిగడ్డ మొల్కపట్నం మీదుగా రావులపెంట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రావులపెంటలోని సాయుధ పోరాట అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం సాయుధ పోరాటంలో అమరులైన పుట్ట మల్లయ్య భార్య లక్ష్మమ్మకు సీనియర్ నాయకులైన చింతకుంట్ల రాములు, గాదే పద్మ, బంగారయ్య లకు శాలువా పూలదండలతో ఘనంగా



సత్కరించారు ఈ సందర్భంగా జరిగిన వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ విముక్తి కోసం కమ్యూనిస్టులు వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు నిజాం నవాబుకు వ్యతిరేకంగా కులమతాలకతీతంగా ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని చెప్పారు ఆనాడు బిజెపి పార్టీ లేదని, అప్పుడు జరిగిన పోరాటం భూస్వామ్యులు నిజాం నవాబులకు వ్యతిరేకంగా పేద ప్రజలు చేసిన పోరాటం అని చెప్పారు కానీ బిజెపి నాయకులు దానిని ముస్లిం, హిందువుల పోరాటంగా చిత్రీకరించి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం నవాబు పాలనలో కీలకంగా ఉన్న నాయకులకు పదవులు ఇచ్చి కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేసేందుకు కుట్రలు చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిజాం నవాబుకు మద్దతు తెలిపిందని ఇప్పుడు ప్రజా పాలన పేరిట దినోత్సవం నిర్వహించి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు పేదలు ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు ఆనాటి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చిత్రీకరించే మోసాలను పసిగట్టి చైతన్యవంతులు కావాలని కోరారు. అమరవీరుల ఆశయాలను సాధించేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు ముందుంటారన్నారు. వారోత్సవాలు జరిగే సమయంలో సిపిఐ ఎం పార్టీ శాఖ మండల మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలను అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరశు రాములు, పోలె బోయిన వరలక్ష్మి, ఆయూబ్, నాయకులు శ్రీనివాస్, దేశిరం నాయక్, సత్యనారాయణ రావు, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి, కోటి రెడ్డి, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి,కె. రమేష్, అరుణ, గోవర్ధనా, నాగిరెడ్డి, కుర్ర సైదా లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేడి పాపయ్య మాదిగని మర్యాద పూర్వకంగా కలిసిన టీజేయూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**



ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్లో మంగళవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్నామని మాకు మద్దతుగా ఉండాలని కోరారు.

## అమ్మ పేరు మీద మొక్కను నాటిన ఎమ్మెల్యే పాయం

**-నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమం**



**పినపాక/తరంగాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మారేడు మొక్కను నాటి, చెట్టుకి తన మాతృమూర్తి కీర్తిశేషులు పాయం రాములమ్మ పేరు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. మానవ మనుగడకు అతి ముఖ్యమైనవి ఆహారం, దుస్తులు, నివాసం, వీటితోపాటు ప్రాణవాయువు ఆక్సిజన్ కూడా ఎంతో అవసరమని తెలిపారు. ఈ అవసరాన్ని దాదాపు మొక్కల నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా తీరుతున్నాయన్నారు. అంతేకాకుండా ఇతరత్రా అనేక రూపాల్లో మొక్కలు మానవుని అవసరాలకు ఉపయోగపడుతున్నాయని తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**తరంగాలు/ భద్రాద్రి/**



జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్,ఎంతో మంది త్యాగాలతోనే హైదరాబాద్ నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్ లో విలీనమైందని,1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్రం సిద్ధించిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా ఎస్పీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్ నందు విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.నేటితో 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు.తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్,రమేష్,శివప్రసాద్,ఆర్ఐలు రవి,నరసింహారావు, లాల్ బాబు మరియు ఎస్సైలు, డిపిఓ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**-ఎంఈఓ వీరస్వామి కి ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే**

**-క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి**




**పినపాక/తరంగాలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో పినపాక మండల స్థాయి పాఠశాల క్రీడ పోటీలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. క్రీడా పోటీలను ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పినపాక మండల ఎంఈఓ వీరస్వామిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ క్రీడ అనేది విద్యార్థుల జీవితాలను మెరుగుపరిచే అద్భుతమైన భావన అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సరదాగా ఉంటూ క్రీడల్లో పాల్గొనాలని, ఎందుకంటే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసికంగా తట్టుకుని బాగా చదువుకునే శక్తి లభిస్తుందని అన్నారు. క్రీడలు ఆడటం ద్వారా, విద్యార్థులు మెదడులో సెరోటోనిన్, ఇతర రసాయనాలను విడుదల చేస్తాయని తెలిపారు. ఈ శ్రమ కారణంగా, వారు ప్రతిరోజూ మరింత చైతన్యం పొందుతారన్నారు. ఇది వారు ఆరోగ్యంగా ఉండటానికి ఆరోగ్యకరమైన, సానుకూల జీవితాన్ని కలిగి ఉండటానికి సహాయపడుతుందన్నారు. స్థిరమైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉండటంలో క్రీడలు కూడా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు,విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

**-లబ్ధిదారులకు 5,85,000 రూపాయల చెక్కుల పంపిణీ**



**పినపాక/తరంగాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట గ్రామంలో పినపాక మండలానికి చెందిన లబ్ధిదారులకు 5,85,000 చెక్కును ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందర్నీ ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి పేదవాడికి పెద్దన్నల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు ఎమ్మెల్యే పాయంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం

**-జాతీయ జెండా ఆవిష్కరణ.**

**తరంగాలు/తొర్రూరు.....**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక వివేకానంద సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం మొత్తానికి ఆగస్టు 15,1947లో స్వాతంత్రం సిద్దిస్తే నిజాం నవాబు పాలనలో ఉన్న తెలంగాణా ప్రాంతానికి మాత్రం సెప్టెంబర్ 17,1948లో స్వాతంత్రం వచ్చింది అని, నిజాం నవాబు పాలనలో నరకం చవిచూసిన తెలంగాణ ప్రజలకు భారత ప్రథమ హోం మంత్రి వర్యులు సర్థార్ వల్లభాయ్ పటేల్ గారి ప్రత్యేక చొరవ చూపి ఆపరేషన్ పోలో ద్వారా నిజాం నవాబు మెడలు వంచి తెలంగాణ ప్రజలకు విముక్తి ప్రసాదించాడని తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు చాలా



ముఖ్యమైన రోజు అని, తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపాలని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసిఆర్ పై శివాలెత్తిన రేవంత్ రెడ్డి నేడు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు అని ప్రశ్నించారు.కేవలం మజ్లిస్ నేతల ఒత్తిడి కి తలొగ్గి కాంగ్రెస్ ప్రభుత్వం విమోచనా ఉత్సవాలు జరుపకుండా,ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోంది అని,గత రెండు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం



అధికారికంగా తెలంగాణా విమోచనా ఉత్సవాలు చేపడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవిస్తుంది అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన అమరుల త్యాగం,వారు చేసిన వీరోచిత గాథలు కాలగర్భంలో కలిసి పోకుండా రాబోయే తరాలకు నాటి పోరాట స్ఫూర్తిని తెలియజేసేందుకు ఆనాటిపోరాట ఘట్టాలను,వీరుల చరిత్ర ను పాఠ్యాంశాలు గా చేర్చాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, బీజేపీ బీజేవైఎం నాయకులు రచ్చ కుమార్,పైండ్ల రాజేష్, గడల శేఖర్, కాగు నవీన్,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్,నూకల నవీన్, పప్పు శెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ,నర్కుటి ఛలపతి రాజ్, భూక్యా నాగేష్, శివగణేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి అండగా నిలిచిన ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన పిల్లలమర్రి జయమ్మ అనారోగ్యంతో మరణించారు.వారీ అంత్యక్రియల నిమిత్తం కీ.శే ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ 5,000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఇంజ శ్రీరాములు,పెంట ఆంజనేయులు, చేర్యాల నాగయ్య, ఇంజ దాస్, కాకల కృష్ణయ్య, కాకల్ల సుధాకర్, ఇంజ నరేష్, చేర్యాల అనిల్ కుమార్, ఇంజ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, కాకల్ల బాలయ్య,కాకల్ల యాదగిరి,కల్లెం యాదగిరి అందజేశారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా అవిష్కరించిన బండ్రు శోభారాణి భాస్కర్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థలో జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్. ఈ కార్యక్రమంలో మేనేజర్ విజయ శ్రీ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాంపురం లో గణేష్ నిమజ్జన కార్యక్రమం

### -వార్డు ఇన్చార్జ్ సోమగాని శ్రీనివాస్






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ శ్రీ శివ గణేష్ ఉత్సవ కమిటీ సీతారాంపురం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఉత్సవాన్ని భక్తిపారవశ్యంతో ఆస్వాదించారు. 42వ వార్డు సీతారాంపురం కాంగ్రెస్ ఇన్చార్జ్ సోమగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, "వార్డు ప్రజలు సుఖసంతోషాలతో, శాంతియుతంగా జీవించాలని, ఆ దేవుని కృప అందరి మీద ఉండాలని" కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్న ప్రసాద వివరణ చేశారు. మహెూత్సవంలో కమిటీ సభ్యులు సతీష్,రాజు, శేఖర్, చిన్న, ముఖేష్, శివ,తదితరులు అహర్నిశలు కృషి చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణేష్ శోభాయాత్రలో చిన్నలు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని మరింత విరాజింపజేశారు.

## గాయాలైన బత్తిని మల్లయ్య గౌడ్ ని పరామర్శించిన తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి



**తరంగాలు న్యూస్,ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో గత పది రోజుల క్రితం తాటి చెట్టుపై నుంచి కింద పడి గాయాలపాలై హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన బత్తిని మల్లయ్య గౌడ్ ని తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు . వైద్యుల సూచనల మేరకు మందులు వేసుకుంటూ మంచి ఆహారం తీసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి , బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ అనంత పద్మనాభ స్వామి వ్రతం వైభవంగా





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ యాద్గార్ పల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి మరియు శ్రీ అగస్త్యేశ్వర స్వామి వార్ల దేవాలయంలో మంగళవారం రోజు శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి జన్మదినం సందర్భంగా అనంత పద్మనాభ వ్రతం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వ్రతం భక్తులకు అష్టైశ్వార్యాలు, అష్టారోగ్యాలు, మరియు సుఖశాంతులు ప్రసాదిస్తుందని భక్తులు విశ్వసిస్తున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, నల్గొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమానికి పిఏసియస్ చైర్మన్ పాదూరి సంజీవ రెడ్డి, చింతరెడ్డి కరుణాకర్ రెడ్డి, దుండిగాలయాదమ్మ శ్రీనివాస్, జొన్నలగడ్డ రాజశేఖరరెడ్డి, కట్టా పద్మాకర్ రెడ్డి, గుంటి శ్రీనివాస్ లత దంపతులు, గుంటి గోపి చంద్రకళ దంపతులు, రచ్చ హనుమంతురావు పద్మ దంపతులు, మల్లెబోయిన నాగేందర్, బంటు యల్లయ్య, వంటి ప్రముఖులు హాజరై, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# మట్టి గణపతి ఉత్సవ కమిటీ పూజా కార్యక్రమంలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు

**-సమ్మయ్య గౌడ్ చేతులమీదుగా లక్కీ డ్రా తీసిన ఉత్సవ కమిటీ**

**-మట్టి గణపతి ఉత్సవ కమిటీని అభినందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్**





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్ బస్టాండ్ నందు గత 36 సంవత్సరాల నుండి మట్టి గణపతిని నవరాత్రులు పూజిస్తారు అందులో భాగంగా మట్టి గణపతి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులు గా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజ చేసారు..కార్యక్రమం అనంతరం సమ్మిగౌడ్ చేతుల మీదుగా లక్కీ డ్రా తీయగా ఆకుతోట ఆర్యన్ గణనాధుని చేతిలోని మోతిచూర్ లడ్డును గెలుచుకున్నారు అదేవిధంగా కీర్తి పల్లవి నరేందర్ లు 3,116 రూపాయలకు కలుశం స్వంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడు మాట్లాడుతూ సామాన్య కుటుంబానికి చెందిన ఉట్కూరి రవిశంకర్ గౌడ్ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఉద్యోగం చేసుకుంటూ తన నైపుణ్యాన్ని ప్రదర్శించి స్వ హస్తాలతో కమిటీ సభ్యుల సహకారంతో ఎలాంటి ఆధునిక పరికారాలు లేకుండానే మట్టి గణపతిని తయారు చేసి ఉత్సవ కమిటీకి ప్రతి సంవత్సరం బహుమతిగా అందజేయడం గర్వించదగ్గ విషయమని రవిశంకర్ ను కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు కీర్తి సుధాకర్, ఉట్కూరి రాజు లు మాట్లాడుతూ సమ్మన్న ఆశయం బలమైనదని ధర్మాన్ని కాపాడుకోవడం కోసం వారు వేస్తున్న ప్రతి అడుగు వెనక ఆ భగవంతుని ఆశీస్సులు వెన్నంటే ఉండి ముందుకు నడిపించే విధంగా చూస్తారని ప్రజల పక్షాన మీరు తప్పకుండా ఉంటారని మా అందరి సహాయ సహకారాలు మీకు ఉంటాయని ఆ భగవంతుడు మిమ్ములను ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపన్నులుగా ఉండే విధంగా చూస్తారని అన్నారు. భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాలని పర్యావరణ పరిరక్షణకు మీరు చేసే ప్రయత్నానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఇక నుండి మీ ద్వారా మట్టి గణపతులను అందరికీ అందేలా చూస్తామని మట్టి గణపతి ఉత్సవ కమిటీని అభినందించారు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలోపోలపల్లి వెంకటేశ్వర రెడ్డి,బోనగిరి శ్రీధర్, వల్లందాస్ రవి, కాంపాటి మహేందర్, రామడుగు శ్రీనివాస్, ఉట్కూరి యాదగిరి,కీర్తి యశ్వంత్ కుమార్,ఉట్కూరి రాకేష్, కీర్తి నవీన్, దామోదర్, సిద్ధార్థ, స్నేహ వెంకటయ్య,భిక్షం, కళ్యాణి,సరిత, లక్ష్మీ, కవిత, నవత, రీతు,అక్షర, అనిత,శరణ్య,పద్మ, కమిటీ సభ్యులు కుటుంబాలతో సహా పాల్గొని గానానాధుని ఆశీస్సులు తీసుకున్నారు...

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 న కేసముద్రం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దామోదర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ,ఎంపీడీవో, కార్యాలయంలో ఎంపీడీవో ఆవిష్కరించగా పోలీస్ స్టేషన్ లో ఎస్సై మురళీధర్ రాజ్ జెండా ఆవిష్కరించారు,రైతు వేదిక లో వ్యవసాయ అధికారి వెంకన్న మండల సాధికారత భవన్ లో మరియు వ్యవసాయ మార్కెట్ నందు కార్యదర్శి అమరలింగేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడలో ఎం సి పి ఐ(యు) ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట సభ పోతుగంటి కాశి అధ్యక్షతన జరిగింది. కాశి మాట్లాడుతూ, ఈ పోరాటం రైతులు భూమి హక్కుల కోసం నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన సాహసపోరాటమని, ఇది సామాజిక సమానత్వానికి మార్గం సుగమం చేసిందని తెలిపారు. ఉద్యమ ఉత్కర్షతలు భూమి హక్కుల కోసం నైజాం, జమీందార్లపై రైతుల సాయుధ పోరాటం. అణగారిన వర్గాలకు చైతన్యం. రాజాకార్ల అన్యాయంపై గట్టి ఎదురు. ఎం సి పి ఐ(యు) నేతలు గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, ఎస్.కె నజీర్, వస్కుల మట్టయ్య యంసిపిఐ(యు) కేంద్ర,రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్, దేవులపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులు అన్నారు. సాయుధ పోరాట లక్ష్యాలు ఈ నాటికీ నెరవేరలేదు అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఎర్రజెండా నాయకత్వంలో పనిచేయాలని అన్నారు. మట్టి మనుషులకు విప్లవ ఓనమాలు నేర్పిన భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్ గార్ల ఆశయ సాధన కోసం పోరాడాలన్నారు. వెట్టి చాకిరీ నుంచి తెలంగాణ ప్రజలను విముక్తి చేసింది కమ్యూనిస్టులన్నారు. నిజాం రజాకార్ల భూస్వామ్యులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం సాగిందన్నారు. 3వేల గ్రామాలలో విస్తరించి ఎర్రజెండా నాయకత్వంలో పనిచేసినారాన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో రైతాంగ సాయుధ పోరాటం జరిగి ఉండకపోతే హైదరాబాద్ భారతదేశంలో విలీనమయ్యే పరిస్థితి ఉండేది కాదన్నారు. ఇది ఎర్రజెండా కమ్యూనిస్టుల విజయమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగానే తెలంగాణలో నేటికీ అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) నాయకులు భరత్, సోమన్న, జ్యోతి, ఉగ్రయ్య,మారయ్య,కోటయ్య,కిరణ్, సందీప్, మురళి,హరి,ప్రశాంత్,పవన్,లింగమ్మ,ఇమ్మానుయేల్,లక్ష్మణ్,రామకృష్ణ పాల్గొన్నారు

## చెరువు గండి పూడ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** అధికారులే వస్తారు,గండి పూడ్చివేస్తారు అని ఎదురు చూడకుండా చెరువు గండి తాత్కాలికంగా పూడ్చిన ఘటన కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల వల్ల గ్రామంలోని ఊర చెరువుకు గండిపడిన విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొందరు కలిసి గండిని పూడ్చే ప్రయత్నం చేయగా,మరల గండి నుండి నీరు వృధాగా పోవడం తో మరల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ సభ్యులు కలిసి గండిని బస్తాలతో నింపి నీరు వృధా పోకుండా ఆపే ప్రయత్నం చేశారు. గండి పూడ్చి వేయడానికి మట్టి అందుబాటులోకి లేకున్నా, ట్రాక్టర్లు,డోజర్ సహాయం లేకుండా వారే బస్తాలలో ఇసుక మట్టి నింపి నీటికీ అడ్డుగా కట్ట కట్టారు. కాగా గ్రామ ప్రజల కొరకు,మత్స్య సంపద కొరకు, వ్యవసాయ రైతుల కొరకు నీటిని నిలువ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న, ఉపాధ్యక్షులు కట్ల పాపయ్య,బోనగిరి రమేష్,తండ సంపత్,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ రాజ్ కుమార్ చే మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-** వరంగల్ జిల్లా నెక్కొండ తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసిన అనంతరం కార్యాలయం ఆవరణలో గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జాతీయ మహానంది అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ వేముల రాజ్ కుమార్ చేతుల మీదుగా రావి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజకుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ కూడా భారతదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఇందుకోసం ప్రతి సంవత్సరం 100 గంటలు అనగా ప్రతివారం రెండు గంటలు స్వచ్ఛందంగా అందరు పనిచేయాలని పరిసరాలను అపరిశుభ్రం చేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఇట్టి విషయాన్ని అందరికీ తెలియజేయాలని అట్లాగే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సమ్మయ్య ను ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలన్నారు. కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు పాటుపడుతూ చెట్లను పెంచడం సమ్మయ్య చేస్తున్న సేవను గుర్తించి అభినందించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దారు రవి సహాయకులు నవీన్ జూనియర్ సహాయకులు రాజేష్ కాశీం రికార్డ్ అసిస్టెంట్స్ రమేష్ సుధాకర్ నవీన మరియు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణకు ముమ్మాటికి విద్రోహమే

**-శివారపు శ్రీధర్ సిపిఐ-ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు**




**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణకు ముమ్మాటికి విద్రోహ దినమేనని శివ్వారపు శ్రీధర్ అన్నారు. సెప్టెంబర్ 17 సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో కొట్టం అంజయ్య అధ్యక్షతన జరిగిన సభలో శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతు... తెలంగాణ రాష్ట్రంలో పాలక పార్టీలు వీలినమని, విమోచనమని ప్రజలకు జరిగిన అన్యాయాన్ని గొప్పగా చిత్రీకరిస్తూ చూపిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముమ్మాటికి విద్రోహం దినమే అని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రధానంగా విప్లవకారులపై ఉంటుందని అన్నారు. బ్రిటిష్ పాలనలోనే దేశంలో 500 పైగా ఫ్యూడల్ సంస్థానాలు కొనసాగుతున్నాయనీ, అందులో ఒకటి నిజాం పాలకుడుగా హైదరాబాద్ సంస్థానం ఉన్నదన్నారు. నిజాం నిరంకుశత్వానికి ఫ్యూడల్ దోపిడీకి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 1946 నుండి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగిందన్నారు. దోపిడికి అణచివేతకు వివక్షతకు గురి అవుతున్న శ్రామిక ప్రజలు దున్నేవానికి భూమి నినాదంగా భూమి భుక్తి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో గొప్ప పోరాట ఐక్యత ప్రదర్శించినారన్నారు. తెలంగాణ నిరంకుశ ఫ్యూడల్ పాలకుడైన నైజాముకు వ్యతిరేకంగా ,నిజాంకు దళారిలైన హిందూ అగ్ర కుల భూస్వాముల అధిపత్యాన్ని కూల్చివేస్తూ తెలంగాణ రైతాంగం 3,000 గ్రామ రాజ్యాలు స్థాపించినారన్నారు. 10 లక్షల ఎకరాల భూములను భూస్వాముల నుండి ప్రజలు స్వాధీనం చేసుకున్నారనీ, ఈ ఉద్యమంలో 3 వేల మంది కమ్యూనిస్ట్ యోధులు అమరులు అయ్యారన్నారు. కానీ విచిత్రంగా బిజెపి పటేల్ సైన్యాలు నిజాంతో జరిగిన కుమ్మక్కును ముస్లిం విమోచనగా పేర్కొంటారనీ దుయ్యబట్టారు. నిరంకుశ నైజాంకు బలమైన మద్దతుదారులు జమీందారులు జాగిర్దారులైన విసునూరు రామచంద్రారెడ్డి లాంటి హిందూ మతములోని అగ్రకుల భూస్వాములే ముస్లిం హిందూ పాలకుల ఐక్య దోపిడీకి మత అడ్డంకులు ఏమీ లేవన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు నాగేశ్వరరావు, మొహమ్మద్ మదర్, ఎడ్ల మల్లయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బొమ్మగాని వెంకన్న, బట్ట మేకల రాజు, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం పట్టణ నాయకులు పానుగంటి సుధాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 4 ఫ్లైవర్స్ నిర్మాణానికి భూమి పూజ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం 3:00 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం వై జంక్షన్ నందు ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు పౌర సరఫరాల శాఖ మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ల ఆధ్వర్యంలో 4 ఫ్లైఓవర్స్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు మహబూబాబాద్ జిల్లాలో వరద బాధితులకు రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో 30 టన్నుల బియ్యం పంపిణీ ప్రారంభించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొంటున్నారు. కావున మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాము.

## డివిజనల్ విద్యుత్ శాఖ ఆవరణలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ డివిజనల్ విద్యుత్ శాఖ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశానికి సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, “విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి కృషి వల్ల ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతోంది” అని అన్నారు. వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం అధికారులు, ఉద్యోగులు, కార్మికుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించేందుకు స్వీట్లు పంచిపెట్టారు.

## సంగెం బ్రిడ్జిని పరిశీలించిన డిసిపి రాజేష్ చంద్ర



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలోని మూసి వంతెనను మంగళవారం భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా వరద నీరు ఎక్కువగా రావడంతో సంగెంలోని భీమ లింగం కత్వ వద్ద ఉన్న వంతెన నీటిమట్టాన్ని పరిశీలించి భారీ బందోబస్తు ఏర్పాటును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసిపి రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ఆస్నాద్ ఎంఎల్ హెచ్పీ ఉమారాణి**



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
విషజ్వరాలు విపరీతంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ ఇంటి ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆస్నాద్ ఎంఎల్ హెచ్పీ ఉమారాణి సూచించారు. ఈ సందర్భంలో మంగళవారం రోజున ఆస్నాద్ గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దోమ కాటుతోనే విషజ్వరాలు ప్రభలే అవకాశాలు అధికంగా ఉన్నాయని, దోమల నివారణకై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని ఆమె సూచించారు. అనారోగ్యం భారిన పడిన వారెవరైనా ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, ప్రయివేటు ఆసుపత్రుల్లో లేని అత్యధునిక వైద్య సదుపాయాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో, సమీప పల్లె దావఖానాలో అందుబాటులో ఉన్నాయని, అనారోగ్య సమయంలో ఆందోళన చెందకుండా తమ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఉమారాణి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో జగదీశ్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయండి.

**-టీఎస్ఎస్ఏ ,అధ్యక్షులు మహేష్ కుమార్.**



**తరంగాలు/యాదాద్రి/**
నవంబర్ 22న వరంగల్లో విద్యార్థి నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి విద్యార్థి యుద్ధభేరి మహాసభ బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ,ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ,తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కురెళ్ళ మహేష్ ,యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో విద్యార్థి నాయకులు, విద్యార్థులతో కలసి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్థారోకో చేస్తామని హెచ్చరించారు. నవంబర్ 22న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించబోయే విద్యార్థి మహాసభ కి విద్యార్థులంతా తరలిరావాలని టీఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరేళ్ళ మహేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఏ విద్యార్థి ఉద్యమ నాయకులు సోనిక, పూజిత, నందిని, మమత అశ్విని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నేతలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీకార్యాలయములోనియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నేతలతో కలసి తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచన మేరకు మిర్యాలగూడ పట్టణము రెడ్డికాలనీ పార్టీ కార్యాలయం నందు పార్టీ ముఖ్య నేతలు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రాష్ట్ర సచివాలయం ముందు రాష్ట్ర సాధన, ఉద్యమానికి అసలు రాష్ట్రానికి సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడంపై నిరసన వ్యక్తం చేస్తూ మన రాష్ట్ర ప్రతీక, మన ఆత్మగౌరవం మన తెలంగాణ తల్లి ని అవమానించడం అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తి అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిరసన తెలిపారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ మాజీ ఛైర్మన్ లు, వైస్ ఛైర్మన్ లు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్, వార్డ్ కౌన్సిలర్లు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ధనావత్ హేమా నాయక్ మృతి-ప్రముఖులు నివాళులు





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
సీనియర్ బంజారా ముద్దుబిడ్డ, మిర్యాలగూడ మండలం భల్లు నాయక్ తండకు చెందిన మాజీ సర్పంచ్ ధనావత్ హేమానాయక్ మంగళవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ వార్త తెలియగానే పలువురు ప్రముఖులు హేమానాయక్ నివాసానికి చేరుకుని, ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి తమ గౌరవాన్ని తెలిపారు. మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, దామరచర్ల మాజీ జెడ్పీటిసి ఆంగోతు లలితా హాజరాం నాయక్, ఇంజం శ్రీధర్, మాజీ సర్పంచులు ధనావత్ సూర్య నాయక్, జటావత్ వినోద్ నాయక్ తదితరులు హేమానాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు. ఈ సందర్భంలో నాయకులు ధనావత్ డాకు నాయక్, ధనావత్ నాగు నాయక్, వాంకుడోత్ అఖిల్ నాయక్ వంటి వారు కూడా హాజరై, హేమానాయక్ సేవలను స్మరించుకున్నారు.

## అన్నదానం మహా దానం



**కుత్బుల్లాపూర్ తరంగాలు/**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని(కురుమర బస్తీ), వెంకటేశ్వర నగర్, పద్మా నగర్ ఫేస్-1, కాలనీల మరియు బస్తీ వాసుల ఆహ్వానం మేరకు విచ్చేసి గణనాదుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, సాయిలు, చిత్తారి, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, మహేష్, శ్రవణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో బాంబుల కలకలం

-బాంబులు వినియోగించి శనిగకుంట మత్తడి పేల్చివేసిన దుండగులు
-భయందోళనలో రైతులు, స్థానికులు
-మత్తడి పేల్చివేతపై ఓ అధికారపార్టీ నేతపై అనుమానాలు



**తరంగాలు ప్రతినిధి/చెన్నూరు**
బాంబులు వినియోగించి చెన్నూరు పట్టణంలోని శనిగకుంట మత్తడిని గుర్తు తెలియని వ్యక్తులు పేల్చివేసిన ఘటన స్థానికంగా దుమారం లేపింది. సోమవారం రోజున రాత్రి సమయాన్ని అదనుగా భావించి, మత్తడి కాంక్రీట్ నిర్మాణాన్ని బాంబులు అమర్చి పేల్చి వేయగా స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. గత కొంత కాలంగా పట్టణానికి చెందిన ఓ అధికారపార్టీ నేత మత్తడి పేల్చివేతకు ఆజ్యం పోసినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హైడ్రా నేపథ్యంలో చెన్నూరు పరిధిలోని చెరువుల సర్వేకు అధికారులు ఆదేశించగా, విషయం తెలుసుకున్న అధికారపార్టీ నేత సర్వేకు ముందుగానే చెరువు నీటి నిల్వను తగ్గించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాడని, ఇందులో భాగంగా నెల రోజుల క్రితమే మత్తడిని కూల్చేందుకు గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ప్రయత్నించగా కొంతమేరకు మాత్రమే పగుల గొట్టారని, అప్పుడు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా నేడు చెరువు మత్తడిని పూర్తిగా లేకుండా చేసేందుకు బాంబులు వినియోగించి పేల్చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువును అనుకొని ఉన్న తన స్థలంలో ఎఫ్టీఎల్ పరిధిని తగ్గించుకోవడం కోసమే ఇంతటి దారుణానికి పాల్పడ్డారు కానీ చెరువునే ఆధారంగా చేసుకొని బ్రతుకుతున్న వారి గురించి ఆలోచించలేదని, ఇట్టి దుశ్చర్యలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నేత సహకరించాడని, ఇలాంటి వాళ్ళను తేలికగా తీసుకుంటే రానున్న రోజుల్లో నాయకులపై, సామాన్యులపై దారుణాలకు పాల్పడే అవకాశం లేకపోలేదని, కావున మత్తడి పేల్చివేతకు బాంబులు వినియోగించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు, జాలర్లు, స్థానికులు కోరుతున్నారు. విషయం తెలిసిన ఇరిగేషన్ ఈఈ విష్ణు ప్రసాద్, డీఈ వేణుగోపాల్ సంఘటనా స్థలానికి చేరుకొని, బాంబులు అమర్చి మత్తడి కాంక్రీట్ నిర్మాణాన్ని పేల్చివేసినట్లుగా గుర్తించి పోలీసులకు పిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవీందర్ పేర్కొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం

-పతాక ఆవిష్కరణ చేసిన గ్రామ ప్రత్యేక అధికారి రాములు నాయక్
-ముఖ్య అతిథిగా హాజరు అయిన మండల ప్రత్యేక అధికారి రాజారాం





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ రాములు నాయక్ . ముఖ్య అతిథిగా హాజరు అయిన మండల ప్రత్యేక అధికారి జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారాం. అనంతరం స్వచ్ఛత హి సేవా 2024 ప్రతిజ్ఞ చేసి, నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం తెలంగాణ క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్,ఉపాధిహామీ శాఖ టిఏ జెమాండ్ల యాదిరెడ్డి, బిల్ కలెక్టర్ సుదర్శన్, అంగన్వాడీ టీచర్స్ శ్రీవాణి, ధనమ్మ, జానకి, ఆశా వర్కర్లు సరిత,భాగ్యమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచతంత్ర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ లోని చింతల్ లో గల జ్యోతి బసు నగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పంచతంత్ర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జ్యోతిబసు నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యూత్ అధ్యక్షులు గడ రమేష్ అన్నారు వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుండి జ్యోతి భాషు నగర్ లో ఎంతో ఘనంగా భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటూ గణనాథుని దీవెనలు పొందుతున్నమని అన్నారు ఈ అన్నదాన కార్యక్రమంలో యూత్ సభ్యులు పెద్దపెల్లి నరేష్,వీరయ్య, లక్షమయ్య,దేవేందర్,వినయ్, శ్రవణ్,నాగరాజు,నగేష్, శివతేజ,సిద్ధార్థ,దినేష్,అవినాష్, నాని,మధులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ వృత్తిలో తన అనుభవాలను వెల్లడించిన

-సీనియర్ ఉపాధ్యాయుడు మడవి వాసుదేవ్...



**తరంగాలు/మంచిర్యాల:**
కాసిపేట మండలంలోని సాలెగూడా గిరిజన పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మడావి వాసుదేవ్ ఉపాధ్యాయ వృత్తిలో తను అనుభవించిన కష్టాలను మరియు తన వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థుల స్థాయిని ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ తన వద్ద విద్య నేర్చుకున్న బాల బాలికలంతా ఈరోజు వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉపాధి పొందుతున్నారని, ఆయన సంతోషపడ్డారు. భవిష్యత్తులో నేటి తరం బాలులంతా గిరిజన పాఠశాలలో విద్యను నేర్చుకొని భవిష్యత్తు తరానికి జ్ఞాన విజ్ఞానాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా మీడియా ముందు సందేశాన్ని ఇచ్చారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు



**తరంగాలు/ దామెర**
హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామ పంచాయతీ ఆవరణంలో కారోబార్ గోవిందు ఆనంద్ అధ్యక్షతన, తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామపంచాయతీ కార్యదర్శి హర్షం శ్రీను పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గోవిందు అశోక్, పెరుక సత్యం, గన్ను సరస్వతి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ డైరెక్టర్ ఈదునూరి సంతోష స్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ ,మాజీ వార్డ్ మెంబర్స్ సూరచందర్, పెరుక రాధా రాణి రాజు, పేర బోయిన కిరణ్ కుమార్ యాదవ్, గ్రామ కో ఆప్షన్ మెంబెర్ నేతని మదన్మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవిందు ఆదాం, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ దామెర మండల అధ్యక్షుడు గోవింద ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంద్రాతి బిక్షపతి, లింగాల రాజు, అంగన్వాడి టీచర్ తాళ్లపల్లి జయ, ఆశ వర్కర్స్ పాముల రమణ, దేవిక, గ్రామపంచాయతీ సిబ్బంది జిల్లెల్ల వనజ, కావ్య , వజ్ర, స్వరూప, ప్రభాకర్, సుధాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ రాజ్ కుమార్ చే మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-**
వరంగల్ జిల్లా నెక్కొండ తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసిన అనంతరం కార్యాలయం ఆవరణలో గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జాతీయ మహానంది అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ వేముల రాజ్ కుమార్ చేతుల మీదుగా రావి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజకుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ కూడా భారతదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఇందుకోసం ప్రతి సంవత్సరం 100 గంటలు అనగా ప్రతివారం రెండు గంటలు స్వచ్ఛందంగా అందరు పనిచేయాలని పరిసరాలను అపరిశుభ్రం చేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఇట్టి విషయాన్ని అందరికీ తెలియజేయాలని అట్లాగే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సమ్మయ్య ను ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలన్నారు. కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు పాటుపడుతూ చెట్లను పెంచడం సమ్మయ్య చేస్తున్న సేవను గుర్తించి అభినందించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దారు రవి సహాయకులు నవీన్ జూనియర్ సహాయకులు రాజేష్ కాశీం రికార్డ్ అసిస్టెంట్స్ రమేష్ సుధాకర్ నవీన మరియు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.0

## తిమ్మాపురం గ్రామంలో ఘనంగా గణేష్ శోభయాత్ర



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రాత్రి రెడ్డి కాలనీకి చెందిన గణేష్ నిమజ్జనం ముగిసింది. మంగళవారం రాత్రి ముత్యాలమ్మ గుడి దగ్గర గణపతి నిమర్జనం చేయాడానికి గ్రామంలో శోభయాత్ర కమనీయంగా కన్నుల పండగగా జరిగింది. ఈ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గణపతిని వర్షాలు కురిపించాలని మొక్కుకున్నారు.వినాయక కమిటీ అధ్యక్షుడు కొసన అబ్బయ్య , ఉపాధ్యక్షులు గొడ్డటి శీను ,కమిటీ సభ్యులు కొసన లక్ష్మయ్య, తోటకూరి లక్ష్మయ్య , పెద్ద గోల్ల అంజయ్య, తోటకూరి స్వామి, కోస్న ఆయిలిమల్లు, బొంత రవి, గొడ్డటి ఎల్లయ్య, తోల్పునూరి మల్లయ్య గౌడ్,కోసన నరసయ్య, తోల్పునూరి(బొంబాయి)అంజయ్య గౌడ్, తోల్పునూరి సత్తయ్య గౌడ్, తోటకూరి శ్రీను, తోటకూరి శేఖర్, తోటకూరి మల్లయ్య, కొల మల్లయ్య గౌడ్, కోసన సత్తయ్య, చిలువేరు అంజయ్య యాదవ్, కోసన శ్రీశైలం యాదవ్, తోల్పునూరి రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లయోలా హైస్కూల్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హనుమకొండలోని న్యూ లయోలా హైస్కూల్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్,ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అతిథులుగా పాల్గొని ముందుగా అమరవీరులకు నివాళులర్పిస్తూ, దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ కొమరం భీమ్ భాగ్యరెడ్డి వర్మ కాలోజి నారాయణ రావు ప్రో జయశంకర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జండా వందనం చేసి పిల్లలకు మిఠాయిలు పంచడం జరిగింది. పిల్లల్ని ఉద్దేశించి కరస్పాండెంట్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆనాడు జరిగినటువంటి సాయుధ పోరాటం , హైదరాబాద్ స్టేట్ విలీనం నిజాం నిరంకుశ పాలన రజాకార్ల అరాచకాలు దేశ్ ముకులు పటేల్ పట్వారిలు తెలంగాణ ప్రజల పైన చేసినటువంటి దాడులు అన్యాయాల పైన పిల్లలకు వివరించడం జరిగింది అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు జరిగినటువంటి పరిణామాలు ఆంధ్ర పెత్తందారులు, ముఖ్యమంత్రులు చేసినటువంటి అన్యాయాలను పైన విద్యార్థులకు వివరించారు అనంతరం వ్యాసరచనలు చిత్రలేఖనం ఉపన్యాస పోటీలు విద్యార్థులకు నిర్వహించి బహుమతులు బహుకరించారు ఆనాటి వీరుల స్ఫూర్తితో మన ముందుకు సాగాలని వారికి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



**తరంగాలు /ఆసిఫాబాద్:**
తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ తల్లిని అవమాన పరచి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసినందున నిరసిస్తూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బర్సా పోచయ్య,సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జాబురే రవీందర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న,టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్,మాజీ ఎంపీటీసీ జలింషా,హైమద్, భీంరావ్,బండి సాయి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..



**తరంగాలు/ఉమ్మడి అదిలాబాద్ ప్రతినిధి:**
బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకు ప్రజాపాలన గత ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజా సమస్యలకు దూరంగా ఉండి పరిపాలించిన నాయకుల లాగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు తీసుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలుపుతూ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు మూచర్ల మల్లయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత , కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోడీ సాంఘిక సేవా సంస్థకు రుణపడి ఉంటాం..




**-వరద బాధితులకు అండగా లోడీ సాంఘిక సేవా సంస్థ**
**-250 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ..**
**-లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి సహకారం మరవలేనిది..**
**-ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వరద బాధిత కుటుంబాలు...**





**తరంగాలు ప్రతినిధి:నెల్లికుదురు:**
ఆపద సమయంలో మేమున్నామంటూ ముందుకొచ్చి నిత్యవసర సరుకులు అందించి,అండగా నిలిచిన లోడీ సాంఘిక సేవా సంస్థకు రుణపడి ఉంటామని వరద బాధితులు తెలిపారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని రావిరాల,శ్రీరామగిరి గ్రామాలలోని సుమారు 250మంది వరద బాధితులకు లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా కోఆర్డినేటర్ వీరబాబు మాట్లాడుతూ లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు లోడీ సాంఘిక సేవా సంస్థ బృందం ఈనెల 13వ తారీకున వరద బాధిత గ్రామాలను సందర్శించి, నష్టపోయిన సుమారు 250 కుటుంబాలను గుర్తించడం తో పాటు మండల రెవెన్యూ ఆఫీసర్ సలహా మేరకు వారి నుండి లబ్ధిదారుల లిస్టును సేకరించడం జరిగిందనారు. లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి వారి ఆర్థిక సహకారముతో సిస్టర్ టెస్సిన్ లోడి సీనియర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బాలశౌరి, సురేష్, కిరణ్ రెడ్డి, వీరబాబు, రమేష్ లు రావిరాల,శ్రీరామగిరి గ్రామాలాలో 250 వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశామన్నారు.ఈ గ్రామంలో చాలామంది ఇండ్లు కోల్పోయి,ఆర్థికంగా నష్టపోయారని భవిష్యత్తులో వారికి మా సంస్థ తరఫున సహాయ,సహకారాలు ఉంటాయని సీనియర్ కోఆర్డినేటర్ వీరబాబు తెలిపారు.ఈ సందర్భంగా నిత్యవసర సరుకులు అందించిన లోడీ సాంఘిక సేవ సంస్థకు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ టెస్సిన్ లోడి సీనియర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బాలశౌరి, సురేష్, కిరణ్ రెడ్డి, వీరబాబు, రమేష్ తదితరులు ఉన్నారు.

## గత 40 రోజుల నుంచి నిలిచిన విద్యుత్ సరఫరా

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**


పట్టించు కొని విద్యుత్ అధికారులు.పబ్లిక్ న్యూస్ నెక్కొండ మండలం సెప్టెంబర్ 17 మంగళవారం.నెక్కొండ మండల కేంద్రంలోని టీ.కే తండా గ్రామపంచాయతీ పరిధిలో గత 40 రోజుల నుండి విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది.దీనిపై ఇప్పటివరకు ఏ ఒక్క రాజకీయ నాయకులు విద్యుత్ అధికారులు కనీసం స్పందించకపోవడం ఆశ్చర్యకరం అని గ్రామస్తులు వాపోతు న్నారు అయితే దీనిపై ఏ ఇ, మరియు డి.ఇ ల కు గ్రామస్తులు పలుమార్లు ఫోన్లు చేసిన సరైన స్పందన లేదు అని తెలియజేస్తున్నారు మంద ఉపేందర్,జె ఎల్ ఎమ్ నవీన్ లు పట్టించుకోక పోవడం తో ప్రజలు దిక్కులేని స్థితిలో చీకట్లోనే మగ్గాల్సి వస్తుంది అయితే ఇప్పటికైనా దీనిపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని టీ.కే తండా గ్రామపంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు, అసలే వర్షాకాలం పైగా చీకటి పాములు తేళ్లు లాంటి ఎన్నో విష కీటకాల వల్ల ప్రమాదం జరుగుతుం దని బిక్కుబిక్కుమంటూ తండా ప్రజలు గడపాల్సి వస్తుంది అంటూ గ్రామంలోని ప్రజలు తెలియజేస్తున్నారు కాబట్టి ఇప్పటికైనా ఉన్నతాధికారులు సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు..

## నెక్కొండ మండల కేంద్రం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని..

**-నెక్కొండ పట్టణంలోని సొసైటీ ఆఫీసులో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము..**

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**




ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు వైస్ చైర్మన్ మెండే వెంకన్న, ఏ మ్ సీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, లావుడ్య యాకూబ్, తేజావత్ గోపి, సొరపు శ్రీనివాస్, తాటిపత్రి నాగేంద్రమ్మ, జంగిలి లక్ష్మి, సింగారపు కమలమ్మ, రెడ్డబోయిన కుమారస్వామి, సీ ఈ ఓ.మోడెం సురేష్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, రావుల భాస్కర్ రెడ్డి, కారింగుల సురేష్, గరికపాటి శ్రీనివాస్, గడ్డం రమేష్, కందిక మాణిక్యం, ఈదునూరి శ్రీనాథ్, బక్కి కుమార్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన నెక్కొండ పట్టణ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సొంటి రెడ్డి.

**-యమునా నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి దంపతులు..**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో యువత యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేసిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి యమునా రంజిత్ రెడ్డి. దంపతులు..



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-**
నెక్కొండ పట్టణ కేంద్రంలోని యువత యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ శోభాయాత్రలో పాల్గొన్న నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి.మెరుగు విజయ్.నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ , చల్ల పాపిరెడ్డి , పేరాల ఉపేందర్ , యువజన కాంగ్రెస్ మండల నాయకులు , చిన్నూరి కార్తీక్ , కొంగర దినేష్ గారు తదితరులు పాల్గొన్నారు. అంధకారంలో టి.కె తండా గ్రామ పంచాయతీ ప్రజలు..

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బి.ఆర్.ఎస్ నాయకులు...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకంగా ఈ రోజు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని ప్రజలకు తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పిలుపు మేరకు. నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఆదేశానుసారం. బుధవారం' నెక్కొండ మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుసంగని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పీటీసి సరోజహరికిషన్ నాయక్,పి ఏ సీ స్ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కొణిజెటి బిక్షపతి,రావుల భాస్కర్ రెడ్డి,దేవానబోయిన విరభద్రం, కారింగుల సురేష్ గౌడ,బక్కి కుమారస్వామి,మెండే వెంకన్న,ఈదునూరి వెంకన్న,బానోత్ లింగ్య,శోభన్, అశోక్,ఖలీల్,నరేందర్,లావుడ్యా యాకుబ్. వడ్డూరి సంపత్. తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు...

## డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను సన్మానించిన యూత్ సభ్యులు మరియు ముదిరాజ్ సంఘం నాయకులు...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:-**
వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో యువమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్. పుట్టిన రోజు సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు. యూత్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించగా గణపతి ని దర్శించుకున్నారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ గారిని శాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈకార్యక్రమంలో డ్యాగల సంపత్ ముదిరాజ్ సున్నపు బిక్షపతి ముదిరాజ్, కొక్కు సాంబయ్య ముదిరాజ్, ఆకుల అశోక్ గౌడ్, చింతకాయల కొమ్మాలు, ఆకుల వెంకటేశ్వర్లు గౌడ్, నర్ర కుమార్ ముదిరాజ్ లతో పాటు యువ మిత్ర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

## తెలంగాణ తల్లిని అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదు

**- బిఆర్ఎస్**

**/కుత్బుల్లాపూర్ తరంగాలు**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి విగ్రహానికి పాదాభిషేకం నిర్వహించారు. సూరారం డివిజన్ పరిధిలో 129 సూరారం డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషకం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ డివిజన్ నాయకులు, సిద్ధిక్, టాక్ లక్ష్మణ్, ఫెరోజ్, శివ గుప్తా, లక్ష్మణ్, జమిల్, సాజిద్, విట్టల్, కిరణ్, మహిళలు నాయకురాలు, హేమలతారెడ్డి, సుభద్ర, శైనజ బేగం కవిత తార బాయ్, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు.

**తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద...**
కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మనగర్ ఫేజ్ 2 తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 131 & 132 డివిజన్లకు చెందిన నాయకులు మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కిషోర్ చారి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, కుంటి మల్లేష్, జలిగం రాకేష్, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.




# జీబ్రా ఫస్ట్ లుక్ అదుర్స్

సహాయ నటుడిగా కెరీర్ ప్రారంభించి.. జ్యోతిలక్ష్మి సినిమాతో పూర్తి స్థాయి హీరోగా మారాడు సత్యదేవ్ ఆయన సినిమాలు భారీ రేంజ్‌లో హిట్లు కాకపోయినా.. ఉన్నంతలో కాస్త బెటర్‌గానే పర్‌ఫార్మ్ చేస్తుంటాయి. కెరీర్ బిగెనింగ్ నుంచి సత్యదేవ్ కథా బలమున్న సినిమాలనే చేస్తూ వస్తున్నాడు. హీరోగానే కాకుండా మధ్య మధ్యలో కీలక పాత్రల్లోనూ మెరుస్తున్నాడు. ప్రస్తుతం సత్యదేవ్ మూడు సినిమాలను లైన్‌లో పెట్టాడు. అందులో 'జీబ్రా' ఒకటి. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిని ఆకట్టుకుంది. అయితే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని లాక్ చేశారు మేకర్స్. ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ మూవీలో సత్య సూర్య అనే పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్, నటిస్తుంది. పుష్పా సినిమాతో ఫేమస్ అయిన ధనంజయ (జాలిరెడ్డి) ఈ సినిమాలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. కాగా ఈ చిత్రాన్ని ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# కన్నప్ప విధేయుడు..గుర్రం పోస్టర్ విడుదల

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం విడుదల చేస్తున్న అప్డేట్ రోజురోజుకు సినిమాపై అంచనాలు పెంచుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఇప్పటివరకు ఈ కన్నప్ప మూవీలో ప్రధాన పాత్రల్లో నటించిన శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు రిలీజ్ చేయగా అవన్నీ క్యూరియాసిటీని పెంచాయి. ఇక గత సోమవారం అక్షయ్ కుమార్ శివుడి పాత్రకు సంబంధించి ప్రీ లుక్‌ను విడుదల చేశారు. తాజాగా కన్నప్ప నుంచి విష్ణు మంచు మరో స్టన్నింగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో తిన్నడికి అత్యంత విధేయుడైన స్నేహితుడు.. టిక్కిని పరిచయం చేశారు. అయితే ఆ స్నేహితుడు గుర్రం కావడం గమనార్హం. ఇప్పుడు ఈ గుర్రంకు సంబంధించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అదేవిధంగా ఈ పోస్టర్‌లో గుర్రంపై విష్ణు మంచు లుక్ అదిరిపోయేలా ఉంది. ఇప్పటికే రిలీజైన కన్నప్ప టీజర్ సినిమా మీద భారీ అంచనాలను పెంచగా డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# జాన్వీని గైడ్ చేస్తున్న కెప్టెన్ ఎవరు.? తెలుగులో వరస సినిమాలు..

ఎప్పుడైనా ఎవరికైనా గైడెన్స్ చాలా ముఖ్యం. మన ముందు రెండు దారులున్నప్పుడు, ఏ దారిని సెలక్ట్ చేసుకోవాలోననే తికమక కనిపించినప్పుడు, రెండిటిలో ఒకదాన్ని చూజ్ చేసుకోమని సలహా చెప్పేవాళ్లు కావాలి. తన జీవితంలో అలాంటి రోల్ పోషించింది కరణ్ జోహారేనని అన్నారు జాన్వీ కపూర్. ఇంతకీ ఆమెకు కరణ్ ఎలాంటి సజెషన్ ఇచ్చారు.?దేవర సినిమాతో సౌత్‌లో అడుగుపెడుతున్నారు జాన్వీ కపూర్. ఈ సినిమాను యాక్సెప్ట్ చేయడానికి ముందు, ఆమెకు మరో తమిళ ఆఫర్ కూడా వచ్చిందట.అయితే రెండిటిలో దేనికి ఓకే చెప్పాలో అర్థం కాకుండా ఉండిపోయారట. ముందు.. టాలీవుడ్‌లో అడుగుపెట్టు. అక్కడి నుంచి ఛాన్సులు అవే వస్తాయని కరణ్ చెప్పడంతో దేవరకు సైన్ చేశారట.కరణ్ ఇచ్చిన సలహా తనకు చాలా బాగా ఉపయోగపడిందని అంటున్నారు జాన్వీ కపూర్. ఇప్పుడు రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేస్తున్నారు ఈ బ్యూటీ.ఇంకో రెండు సినిమాలు కూడా సెట్స్ మీదున్నాయి. దేవర సినిమాలో ఈమె రోల్ కోసం ప్రత్యేకంగా దృష్టిపెట్టానని అన్నారు కొరటాల. నార్త్ లో నాకు సినిమాలకేం తక్కువలేదు. వరుసగా ఆఫర్లున్నాయి.ఇప్పటి వరకు చేసినవి కూడా పది కాలాలపాటు గుర్తుండిపోయే పాత్రలే. సౌత్‌లోనూ అంతకు మించిన పేరు తెచ్చుకోవాలన్నది నా కల. అది జరిగితే మా అమ్మ ఆశయం నెరవేరినట్టేనని చెబుతున్నారు జాన్వీ.



# రెమ్యునరేషన్ పెంచేసిన యానిమల్ బ్యూటీ

చాలా రోజులుగా సోషల్ మీడియాను షేక్ చేస్తున్న భామల్లో టాప్‌లో ఉంటుంది తృప్తి డిమ్రి. యానిమల్ సినిమాలో అందాలు ఆరబోసి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ బ్యూటీ అతి తక్కువ కాలంలోనే బాలీవుడ్‌లో వన్ ఆఫ్ ది బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది. మరోవైపు బ్యాడ్ న్యూజ్ కూడా మంచి వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ ఇప్పుడు బీటౌన్ దర్శక నిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఇదిలా ఉంటే ఈ భామ తన రెమ్యునరేషన్‌ను భారీగా పెంచేసిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం తృప్తి డిమ్రి రూ.6 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచేసిందని ఇన్‌సైడ్ టాక్. కాగా తృప్తి డిమ్రి సక్సెస్ వేవ్‌లో దూసుకెళ్తుండటంతో రెమ్యునరేషన్‌ను అమాంతం పెంచేసిందన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తృప్తి డిమ్రి ఖాతాలో భూల్ భులయ్యా 3, ధడక్ 2, సినిమాలున్నాయి. వీటితోపాటు పలు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.



# కాంచన సీరిస్‌లో పూజా హెగ్డే పేరు పరిశీలన

దర్శక నటుడు, నిర్మాత రాఘవ లారెన్స్ కథానాయకుడిగా వచ్చిన 'కాంచన' సిరీస్‌లో భాగంగా త్వరలో నాలుగో భాగం తెరకెక్కనుంది. ఇందులో హీరోయిన్‌గా బుట్టబొమ్మ పూజా హెగ్డేను తీసుకునేందుకు సంప్రదింపులు జరుపుతున్నారు. ఒకవైపు ఇతర దర్శకులతో కలిసి పనిచేస్తున్న రాఘవ లారెన్స్.. మరోవైపు 'కాంచన-4' స్క్రిప్టును కూడా సిద్ధం చేసుకున్నారు. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కించాలని ఆయన నిర్ణయించారు. దీనికి అనుగుణంగానే ఈ స్టోరీ విన్న తర్వాత గోల్డ్‌మైన్స్ నిర్మాణ సంస్థ ముందుకు వచ్చింది. దీంతో ఈ సంస్థతో కలిసి రాఘవ లారెన్స్ కాంచన నాలుగో భాగాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నారు. గత మూడు చిత్రాల తరహాలోనే నాలుగో భాగాన్ని కూడా ప్రేక్షకులను అలరించేలా కథను సిద్ధం చేశారు. ఈక్రమంలో ముందుగా మృణాల్ ఠాకూర్, మాళవిక మోహనన్ పేర్లు వినిపించినప్పటికీ తాజాగా హీరోయిన్‌గా పూజా హెగ్డేను తీసుకునేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. కాగా, గోల్డ్‌మైన్స్ నిర్మాణ సంస్థ అనేక తమిళ హిట్ చిత్రాలను హిందీలోకి అనువాదం చేసి విడుదల చేసింది. లారెన్స్ ప్రస్తుతం నటిస్తోన్న హంటర్ చిత్రాన్ని కూడా ఈ సంస్థే నిర్మిస్తుండడం గమనార్హం.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**